కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 24, ఆగస్టు 2026 16 పేజీలు


2 లో..

కాంగ్రెస్ సేవాదళ్‌ను గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయాలి

తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్

హైదరాబాద్ గాంధీభవన్‌లో సేవాదళ్ రాష్ట్ర సమీక్షా సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ సేవాదళ్‌ను గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో గల డిసిసి కాంగ్రెస్ సమావేశ మందిరంలో సేవాదళ్ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మిద్దెల జితేందర్ అధ్యక్షత వహించగా, కాంగ్రెస్ కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జీ వినోద్

సీజనల్ వ్యాధుల ముప్పు...

అప్రమత్తతే రక్షణ

దోమల విజృంభణతో జ్వరాలు

కలుషిత నీరు, ఆహారంతో జాగ్ర

చిన్నారులు, వృద్ధులపై తీవ్ర ప్రభావం

ఆస్పత్రులలో పెరుగుతున్న రద్దీ

పారిశుధ్యంపై అధికారుల నిర్లక్ష్యం

ప్రజల భాగస్వామ్యమే కీలకం




2 లో..

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త

వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్న ప్రతిసారీ సీజనల్ వ్యాధుల ముప్పు పెరుగుతోంది. వర్షాలు కురవడం, ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు మారడం వంటి పరిస్థితులు వైరస్‌లు, బ్యాక్టీరియా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఫలితంగా జ్వరం, జలుబు, దగ్గు, గొంతునొప్పి, విరేచనాలు వంటి సాధారణ లక్షణాలతో పాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల ప్రమాదం కూడా పొంచి ఉంటుంది.

దోమల విజృంభణతో జ్వరాలు

వర్షాలు కురిసిన తర్వాత ఇండ్ల పరిసరాలు, ఇండ్ల స్థలాలు, నిర్మాణ ప్రాంతాలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పూల కుండీలు వంటి వాటిలో నీరు నిలిచిపోతుంది. ఇవి దోమల వృద్ధికి అనుకూలంగా మారతాయి. దోమల విజృంభణతో ప్రజలలో డెంగ్యూ, మలేరియా ప్రబలే అవకాశాలు పెరుగుతాయి. అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాల, కీళ్ల నొప్పులు, వికారం, వాంతులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తే డెంగ్యూగా పరిగణనలోకి తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కడుపునొప్పి, నిరంతర వాంతులు, రక్తస్రావం, అసాధారణ నీరసం, శ్వాస తీసుకోవడంలో




2 లో..

అర్ధరాత్రి రోడ్లపైకి కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

ఆకస్మిక తనిఖీలు, వ్యాపారులకు హెచ్చరికలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

నగరంలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో రాత్రివేళ పోలీస్ పెట్రోలింగ్ తీరుతెన్నులను, శాంతిభద్రతల పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించారు.

ఈ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా సీపీ నగరంలోని ప్రధాన కూడళ్లయిన రాజీవ్ చౌక్, శనివారం మార్కెట్, తెలంగాణ చౌక్‌లతో పాటు బైపాస్ రోడ్డులోని దాబా ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. రాత్రి గస్తీ (నైట్ పెట్రోలింగ్) సరిగ్గా సాగుతుందా లేదా, విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారా అనే అంశాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు.


2 లో..

బస్సులో సీటు కోసం.. కర్చీఫ్ వేయడం కాదు సుమా..

జమ్మికుంటలో వారసంత కోసం.. చిరువ్యాపారుల గోనె సంచులు వేసి ముందుచూపుతో రిజర్వ్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఒక మహాకవి చెప్పినట్లు.. కోటి విద్యలు కూటికోసమే.. ఎవరు సమాజంలో మంచి, చెడు ఏ పనులు చేసిన చివరికి ఆ బుక్కెడు.. మెతుకుల కోసమే.. ఆ ఉపాధిలో భాగంగానే కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మున్సిపాలిటీ ఏర్పాటు అయిన ప్పటి నుండి.. వీధి/చిరు వ్యాపారులకు వింత వింత కష్టాలు ప్రారంభమయ్యాయి. కరోనా సమయంలో బ్రాండీషాపుల వద్ద మందుబాబులు క్యూలైన్‌లో బారులు తీరినట్లు, గత కొంతకాలంగా రైతులు యూరియా బస్తాల కోసం ఎరువుల దుకాణాల వద్ద చెప్పులు, ఇతర వస్తువులు వరుసలో పెట్టినట్లు.. జమ్మికుంట వీధి వ్యాపారులు స్థలం కోసం (అడ్డా కోసం)

సీజనల్ వ్యాధుల ముప్పు... అప్రమత్తతే రక్షణ...

మొదటి పేజీ తరువాయి..

ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. దోమల ద్వారా వ్యాపించే మరో ముఖ్యమైన వ్యాధి మలేరియా. జ్వరం, చలి, వణుకు, చెమటలు పట్టడం, తల నొప్పి, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే మలేరియాగా పరిగణించాలని వైద్యులు సూచిస్తున్నారు. వైద్యులకు సంప్రదించి పరీక్షలు చేయించుకుని, వారి సూచన మేరకు చికిత్స తీసుకోవాలి.

కలుషిత నీరు, ఆహారంతో జాగ్రత్త

వర్షాకాలంలో తాగునీరు కలుషితం కావడం వల్ల విరేచనాలు, వాంతులు, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. బయట ఆహారం తీసుకునేటప్పుడు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. మరిగించి లేదా సురక్షితమైన నీటినే తాగడం, ఆహారాన్ని మూతపెట్టి ఉంచడం, భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, మట్టి పనులు చేసిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం వంటి సాధారణ జాగ్రత్తలు అనేక ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడతాయి.

చిన్నారులు, వృద్ధులపై తీవ్ర ప్రభావం

చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలో ఇన్ఫెక్షన్ల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. పిల్లలకు జ్వరం వచ్చినప్పుడు పాఠశాలకు పంపకుండా పరిస్థితిని గమనించడం, తగినంత ద్రవాలు అందించడం, తగినంత విశ్రాంతి ఇప్పించడం, అవసరమైతే వైద్యులను సంప్రదించడం మంచిది.

ఆస్పత్రులలో పెరుగుతున్న రద్దీ

సీజనల్ వ్యాధులు విజృంభించే సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులలోజ్వర బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఒకే సమయంలో అనేక మంది రోగులు వైద్య సేవల కోసం రావడం వల్ల ఆస్పత్రులలో, డయాగ్నొస్టిక్ సెంటర్లలో రద్దీగా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో ప్రతి జ్వరాన్ని డెంగ్యూ లేదా మలేరియాగా భావించడం ఎంత తప్పో, ప్రతి జ్వరాన్ని సాధారణ ఫీవర్‌గా తీసుకోవడం కూడా అంతే ప్రమాదకరం అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

పారిశుధ్యంపై అధికారుల నిరక్ష్యం

సీజనల్ వ్యాధులు కేవలం ప్రజల వ్యక్తిగత ఆరోగ్య సమస్య కాదు. ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన అంశం. కాలువల్లో చెత్త పేరుకుపోవడం, రోడ్లపై నీరు నిలవడం, ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వంటి సమస్యలు దోమల పెరుగుదలకు కారణమవుతున్నాయి. అధికార యంత్రాంగం చొరవ తీసుకొని ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలు, డ్రైనేజీల శుభ్రత, నిల్వ నీటి తొలగింపు, పారిశుధ్య అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉంది. కేవలం ప్రచారాలు చేసి ఊరుకోవడం, వ్యాధులు ప్రబలిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు చర్యలే సమర్థవంతమైన ప్రజారోగ్య వ్యూహం.

ప్రజల భాగస్వామ్యమే కీలకం

సీజనల్ వ్యాధులను పూర్తిగా అరికట్టడం కేవలం ప్రభుత్వ యంత్రాంగంతో సాధ్యం కాదు. ప్రతి కుటుంబం తన ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి. వారానికి కనీసం ఒకసారి నీటి నిల్వలను పరిశీలించాలి. దోమల పెరుగుదలకు కారణమయ్యే వస్తువులను తొలగించాలి. వ్యాధి వచ్చిన తర్వాత ఆస్పత్రికి పరుగెత్తడం కంటే, వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే ఉత్తమం. సీజనల్ వ్యాధుల నియంత్రణకు మందుల కంటే ముందు పారిశుధ్యం, అవగాహన, ముందస్తు చర్యలు అవసరం. ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్యశాఖ సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు.

బస్సులో సీటు కోసం.. కర్చీఫ్ వేయడం కాదు సుమా..





మొదటి పేజీ తరువాయి..

సంచులు వేసి రిజర్వ్ చేసుకున్న సంఘటన ఆదివారం జమ్మికుంట పట్టణంలో పలువురిని ఆలోచింపజేసింది. ఒకనాడు జమ్మికుంట గాంధీచౌక్ సమీపాన నిత్య కూరగాయల మార్కెట్ ఏళ్ల తరబడి నిర్వహించారు. ఆ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి వ్యాపారులకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని అప్పటి పాలకవర్గం ప్రతిపాదనలు చేసి ఆ వ్యాపారులను కొండూరి కాంప్లెక్స్ ప్రాంతానికి సాగనంపారు. నిర్మాణాల కోసం నిధులు సైతం కేటాయించారు. ఏమైందో.. ఏమో.. ఆ పనులు అటకెక్కాయి..?

ఆ తదుపరి జమ్మికుంట నిత్య కూరగాల మార్కెట్ కోసం జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో అప్పటి ప్రభుత్వం రైతుబజార్ నిర్మించి అట్టహాసంగా

ప్రారంభించినప్పటికి పట్టణానికి దూరంగా ఉందని, అటు వైపు ప్రజలు పోవడమే మానేసారు. వీధి వ్యాపారులకు మున్సిపాలిటీ పాలకవర్గానికి ఆరోజుల్లో పెద్ద వీధి పొరాటాలే జరిగాయి. చేసేది ఏమిలేక.. పాలకవర్గం చూసిచూడనట్టు వ్యవహరించడంతో రైతుబజార్ అంతంత మాత్రంగా నడుస్తుంది. వందలాది మంది వ్యాపారులు తిరిగి యధావిధిగా జమ్మికుంట గాంధీచౌక్ నుండి బొమ్మలగుడి వరకు, కొండూరి కాంప్లెక్స్‌లో నాలుగు ప్రధాన వీధుల్లో కూరగాయల దుకాణాలతో పాటు పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ప్రతి మంగళవారం జరిగే వారసంత ఈ ప్రాంతంలో ఇంత.. అంత కాదు సుమా.. ఈ వారసంత పేరుమీద ప్రతియేట సుమారు 50లక్షల రూపాయల ఆదాయం వస్తుంటుంది మున్సిపాలిటీకి. ఇదంత సబబుగానే ఉన్నప్పటికి జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్.. (ఆనాటి మావోయిస్టుల ఆక్రమిత 20 ఏకరాల స్థలం) ఈరోజు మూడు జిల్లాల ప్రజలకు ఇక్కడ కార్పోరేట్ ఆసుపత్రులు, కార్పోరేట్ విద్యాసంస్థలు,

పెద్ద పెద్ద స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్‌లు, జాతీయ బ్యాంకులు, ఇతరత్ర హోల్‌సేల్ వ్యాపారాలు ఇందులో చోటు చేసుకుని ఓ వెలుగు వెలుగుతుండడంతో అక్షరాల గజం భూమి లక్ష 25వేలకు చొప్పున అమ్ముడుపోతుంది. ఈ ప్రాంతంలో జనసాంద్రత అధికం కావడంతో మున్సిపాలిటీ కొత్త పాలకవర్గం వారసంతాను గాంధీచౌక్, బొమ్మలగుడి, కొండూరి కాంప్లెక్స్ ప్రధాన వీధుల నుండి బొమ్మలగుడి వెనుకవైపులో ఉన్న బుడ్డగిర్ని, పాత వ్యవసాయ మార్కెట్‌కు పోయే రహదారి, సువర్ణ ఫంక్షన్ హాల్ వెళ్లే దారి వైపుకు మార్చింది. దీనితో మున్సిపాలిటీ సిబ్బంది సీసీ రోడ్డుకు ఇరువైపుల చెత్త, చెదారం, పచ్చటి గడ్డి, పిచ్చి మొక్కలను ఆదివారం ఒక్కసారిగా శుభ్రం చేయడంతో వారసంతాలో వీధి వ్యాపారాలు అమ్ముకునే వందలాది మంది వ్యాపారులు ఒక్కసారిగా ఆర్టిసీ బస్సులో సీటు కోసం కర్చీఫ్ (దస్తీ) ముందస్తుగా వేసినట్లుగా ఈ విషయం తెలుసుకున్న సంతలో చిరువ్యాపారాలు చేసుకునే వ్యాపారులు తండోప తండాలుగా తరలివచ్చి ఊరిచివర నాలుగు ప్రధాన రహదారుల్లో గోనే సంచులు, పాత చీరలు, ప్లాస్టిక్ వరుకు సంచులు, పీకేసిన పిచ్చి మొక్కలను, సాబాది బండలను ముందస్తుగా ఎక్కడివాళ్లు అక్కడ అడ్డాలుగా మార్చుకుని రిజర్వ్ చేసుకున్న సంఘటన జమ్మికుంట మున్సిపాలిటీలో చర్చానీయంశంగా మారింది. స్థానిక మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు, చిరువ్యాపారులు నిత్యం.. వారసంతాలో అగచాట్లు పడకుండా శాశ్వత పరిష్కారాలు ఏర్పాటు చేయాలని వీధి వ్యాపారులతో పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



అర్ధరాత్రి రోడ్లపైకి కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

మొదటి పేజీ తరువాయి..

నిర్దేశిత సమయం ముగిసినప్పటికీ ఇంకా తెరచి ఉన్న హోటళ్లు, దాబాలు, టీ పాయింట్లు, పాన్ షాపుల యజమానులతో సీపీ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేళలు పాటించాలని, పరిమితి దాటి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన షాపుల యజమానులకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు.

రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను వేగవంతం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో గస్తీని మరింత పటిష్టం చేయాలని సూచించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని సీపీ గౌష్ ఆలం తెలిపారు

కాంగ్రెస్ సేవాదళ్‌ను గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..



కల్యాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సేవాదళ్‌ను గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని, స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారితో పోరాడి స్వతంత్ర ఉద్యమంలో ఎన్నో త్యాగాలు చేసిన ఘనత సేవాదళ్‌దని, సేవాదళ్ కు దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ మొట్టమొదటి అధ్యక్షుడని అన్నారు. సేవాదళ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సేవాదళ్ నాయకులు సామాజిక స్పృహ కలిగి సేవాభావంతో పనిచేస్తే సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందన్నారు. మన కాంగ్రెస్ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, ఈ పార్టీలో పనిచేస్తున్న మీరందరూ ఎంతో గౌరవం పొందాలని పేర్కొన్నారు. సేవాదళ్‌లో పనిచేస్తున్న రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వాలని, సంక్షేమ కార్పొరేషన్లలో వారికి సరైన గుర్తింపు ఇవ్వాలని ఆకాంక్షి చారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ (పెద్దపల్లి జిల్లా సేవాదళ్) అధ్యక్షుడు బొల్లి స్వామి మాట్లాడుతూ సేవాదళ్‌లో పనిచేస్తున్న రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు నామినేటెడ్ పదవులలో సరియైన ప్రాధాన్యత ఇస్తే పార్టీ బలోపేతమవుతుందన్నారు. ఇందిరమ్మ గృహ సెలెక్షన్లలో గాని, సంక్షేమ పథకాలలో వారికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల నాయకులు, రాష్ట్ర నాయకులు, 48 నియోజకవర్గాల కన్వీనర్లు, ప్రచార కమిటీ కన్వీనర్ జి.వి. మదన్, జిల్లా నాయకులు ఎం.డి. రఫీ, షబ్బీర్, ఇంజమూరి మహేష్, ఉలుతూర్ల లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో మద్యం మత్తులో.. మధ్యప్రదేశ్ గ్యాంగ్ హల్‌చల్..

-ఇద్దరికి తీవ్రగాయాలు..

-పోలీసుల రంగప్రవేశం..

-ఆసుపత్రికి తరలింపు..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:





ఖాజీపేట–బలార్షా సెక్షన్‌ల మధ్య రెండోవ అతిపెద్ద రైల్వేస్టేషన్‌గా పేరున్న జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం 4గంటల ప్రాంతంలో చిత్తుగా మద్యం సేవించిన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు ఫ్లాట్ ఫాంపై ఉన్న ప్రయాణికులపై ఆకారణంగా దాడి చేసి పలువురిని గాయపర్చారు. ఒక్కసారిగా ఫ్లాట్‌ఫాంపై ఉన్న ప్రయాణికులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో పట్టణ సిఐ రామకృష్ణగౌడ్ పలువురు పోలీస్ సిబ్బందిని రైల్వేస్టేషన్‌కు పంపించడంతో పెనుప్రమాదం తప్పింది. జమ్మికుంట పట్టణంలో పలు రాష్ట్రాలకు చెందిన కూలీలు, రైస్ కాటన్ ఇండస్ట్రీస్‌లతో పాటు ఇంటి నిర్మాణ పరిశ్రమలో వేలాది మంది పనులు చేస్తుంటారు. పేయింటింగ్ పనులు నిర్వహించే పలువురు వ్యక్తులు చిత్తుగా



మద్యం తాగి ఆకారణంగా పట్టణంలోని కొత్తపల్లికి చెందిన సారయ్య అనే వ్యక్తితో పాటు మరో ప్రయాణికుడిని దిలీప్ అనే వ్యక్తి రాడ్‌తో దాడి చేయడంతో అతని తల పగిలింది. అప్పటికే పోలీసులు ఫ్లాట్ ఫాంపైకి చేరుకుని మద్యం మత్తులో ఉన్న మధ్యప్రదేశ్ గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయాలపాలైన ఇరువురిని హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైల్వేస్టేషన్ సమీపంలోనే పోలీస్ స్టేషన్ ఉండడం మూలంగా సకాలంలో పోలీసులు చేరుకుని దాడిని చేసిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం వల్ల పెద్ద ప్రమాదమే తప్పిందని ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

-రైల్వే పోలీసులు ఎక్కడ..?

ఖాజీపేట–బలార్షా సెక్షన్‌ల మధ్య రామగుండం రైల్వేస్టేషన్ తర్వాత అత్యధిక ప్రయాణికులు ప్రయాణించే ఈ రైల్వేస్టేషన్ నుండి నిత్యం మూడు జిల్లాలకు చెందిన సుమారు రెండు వేల మంది ప్రయాణకులు దేశంలోని నలుమూలాలకు నిత్యం ప్రయాణిస్తుంటారు. దీని మూలంగా రామగుండం తర్వాత ఆర్థిక రాబడిలో జమ్మికుంట రైల్వేస్టేషన్ ప్రతియేట ద్వితీయ స్థానంలో ఉంటుంది. ఈ రైల్వేస్టేషన్‌కు రామగుండం రైల్వే పోలీసులు ఇక్కడ విధులు నిర్వర్తిస్తుంటారు. కానీ ఎక్కడ వారు ఎక్కడ కానరారు. ప్రమాదాలు జరిగినప్పుడు రైలు పట్టాలపై ఎవరైన ప్రమాదవశాత్తు కానీ, ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు మాత్రమే ఇక్కడ రైల్వే పోలీసులు కనిపిస్తుంటారు. ఈ స్టేషన్ నుండి నిత్యం ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం మహారాష్ట్ర ప్రాంతానికి సరఫరా అవుతుంటాయి. బలార్షా ప్రాంతం నుండి ఈ ప్రాంతానికి గంజాయి, టేకుకర్ర, ఇతర నిషేదిత మత్తు పదార్థాలు సరఫరా అవుతూ ఉన్న సివిల్ పోలీసులకు పట్టుబడుతున్న రైల్వే పోలీసులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికే ఈ రైల్వేస్టేషన్‌లో పలుమార్లు మద్యం మత్తులో ఉన్న ఆకాతాయిల వల్ల పలుమార్లు గొడవలు జరిగాయి. రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు భద్రత లేకుండా పోయిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం జరిగిన దాడి సంఘటనలో ఒక వ్యక్తికి తల పగులగా.. మరో వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ సంఘటనపై రైల్వేశాఖ పోలీసులు న్యాయ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రైల్వేస్టేషన్‌లో కనీస మౌళిక సదుపాయాలు లేక ఇప్పటికే ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకి ఈ స్టేషన్‌కు రైల్వే పోలీసులు ఉన్నట్లా..? లేనట్లా..? రైల్వే డిఆర్ఎం వెల్లడించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

నేరాలు-దారుణాలు

పనికి వెళ్తూ కాల్వలో శవమైన వృద్ధురాలు

-పల్సర్‌పై పరారైన గుర్తుతెలియని వ్యక్తులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బడుగు దుబ్బరాజు అనే మహిళ ఆదివారం ఉదయం అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించింది.రోజువారీ లాగే ఉదయం 4 గంటలకు తాతమ్మ గుడిలో పనికి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరిన ఆమె,గొల్లపల్లి రోడ్డులోని తిమ్మాపూర్ బస్‌స్టాప్ సమీపంలో గల ఎస్సారెస్పీ చిన్న కెనాల్‌లో మృతిచెంది పడి ఉంది.ఉదయం సుమారు నాలుగు గంటల ఇరవై సమయంలో మోతే బక్కన్న వ్యవసాయ పొలం వద్ద అరుపులు వినిపించడంతో, భయపడిన ఒక స్థానిక మహిళ వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించింది.స్థానికులు అక్కడకు చేరుకుని గాలించగా,కెనాల్‌లో దుబ్బరాజు మృతదేహం లభ్యమైంది. అదే సమయంలో అక్కడే పార్క్ చేసి ఉన్న ఒక పల్సర్ మోటార్ సైకిల్‌పై గుర్తుతెలియని వ్యక్తులు వేగంగా పరారైనట్లు స్థానికులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. కుమారులు ఇద్దరు దుబాయ్‌లో ఉండగా,కుమార్తె స్వప్న పిల్లలతో కలిసి తల్లి వద్దే నివసిస్తోంది.సమాచారం అందుకున్న జగిత్యాల డిఎస్పి పురుషోత్తం, రూరల్ సిఐ సుధాకర్,ఎస్ఐ ఉమా సాగర్ క్లూస్ టీమ్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ఘటన స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. మృతురాలి కుమార్తె బడుగు స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని,నిందితుల గుర్తింపుతో పాటు మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.

చందుర్తి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రమాదంలో భార్య భర్తల మృతి

హల్దీ వేడుకకు వెళ్తుండగా విషాదం

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురికి ప్రమాదం

కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని

కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఇద్దరికి చికిత్స

క్షతగాత్రుల్లో చిన్నారి

రుద్రంగి ప్రభాత వార్త :రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో





ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రుద్రంగి మండల కేంద్రంలోని ఒక కుటుంబం కారులో చందుర్తిలో నిర్వహించే హల్దీ వేడుకకు వెళ్తుండగా లింగంపేట శివారులో గల పెద్దమ్మ ఆలయ మూల మలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి దూసుకెళ్ళిన సంఘటనలో మహిళ మృతి చెందగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబ సభ్యులు కారులో చందూర్తిలో జరిగే వివాహ వేడుకలకు వేళ్తుండగా లింగంపేట గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపంలోని మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో చిన్నారితో సహా ఐదుగురికి తీవ్ర గాయలవ్వడంతో 108 అంబులెన్సు సహాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో భార్య సమీన (40), భర్త షాదుల్లా (45) చికిత్స పొందుతూ మృతి చెందగా చిన్నారి తో సహా నలుగురు చికిత్స పొందుతున్నారు. ప్రమాద సంఘటన స్థలానికి చేరుకున్న చందూర్తి ఎస్ఐ రమేష్ విచారణ జరుపుతున్నారు. ప్రమాదంలో భర్య భర్తలు మృతి చెందడంతో రుద్రంగిలో విచాదఛాయలు అలుముకున్నాయి. వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుల కుంటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరమార్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతక్రియల్లో పాల్గొన్నారు.

ఓదెలలో యువకుడి ఆత్మహత్య

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతూ మానసిక వేదనకు గురైన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన ఓదెల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం ఓదెల గ్రామానికి చెందిన అల్లం దిలీప్ (26), తండ్రి సత్తయ్య ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్న దిలీప్ గత ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలుమార్లు ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందినప్పటికీ అనారోగ్యం తగ్గకపోవడంతో మానసికంగా తీవ్రంగా బాధపడుతున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఇంట్లోని బాత్రూంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి తండ్రి అల్లం సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్సై సనత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అర్ధరాత్రి ఇంట్లో దొంగలు పడ్డారు

తులం బంగారం, మూడు తులాల వెండి దొంగతనం

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో రాపాక లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు పడ్డారని ఆదివారం తెలిపారు. బాధితుడు లక్ష్మణ్ తెలిపి న వివరాల ప్రకారం.. శనివారం అర్ధరాత్రి ఇంటికి తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని దొంగలు తాళం పగల గొట్టి ఇంట్లో ఉన్న తులం బంగారం, మూడు తులాల వెండి, విలువగల బ్యాండ్ వస్తువులు, రాగి ఇత్తడి వస్తువులు సుమారుగా రూ.3 లక్షల విలువ వరకు ఉంటుందని పోలీసులకు ఫిర్యాదు చేపట్టినట్లు తెలిపారు.



ఇబ్రహీంపట్నంలో 300 గ్రాముల గంజాయి స్వాధీనం

బీహార్‌కు చెందిన యువకుడి అరెస్ట్.. కేసు నమోదు

మెట్‌పల్లి/ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న బీహార్‌కు చెందిన 19 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 300 గ్రాముల ఎండు గంజాయితో పాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్‌పల్లి డీఎస్పీ రాములు సూచనలతో మెట్‌పల్లి సీఐ బి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎస్సై జి.నవీన్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఇబ్రహీంపట్నం వైపు గంజాయి విక్రయిం చేందుకు ఓ వ్యక్తి వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీ సులు ఇబ్రహీంపట్నం బస్టాండ్ వద్ద నిఘా ఏర్పాటు చేశారు.మెట్‌పల్లి నుంచి ఆర్టీసీ బస్సులో ఇబ్రహీంపట్నం చేరుకున్న బీహార్ రాష్ట్రానికి చెందిన సాగర్‌కుమార్ (19)ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో గత నాలుగు నెలలుగా మెట్‌పల్లి పట్టణంలో ఓ గదిని అద్దెకు తీసుకుని తండ్రి, స్నేహితుడితో కలిసి ఉంటూ హమాలీగా పనిచేస్తున్నట్లు వెల్లడించాడు. బీహార్ నుంచి గంజాయిని తీసుకొచ్చి మెట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపాడు.పది రోజుల క్రితం బీహార్‌కు వెళ్లి కిలో గంజాయిని తీసుకొచ్చి కొంత భాగాన్ని మెట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో విక్రయించగా, మిగిలిన 300 గ్రాముల గంజాయిని ఇబ్రహీంపట్నం మండల పరిసరాల్లో విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో అతని వద్ద ఉన్న 300 గ్రాముల ఎండు గంజాయితో పాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్న ఎస్సై జి.నవీన్‌కుమార్, కానిస్టేబుళ్లు సంతోష్‌కుమార్, ప్రశాంత్‌చైతన్య, మహేందర్‌లను సీఐ బి.సురేష్‌బాబు అభినందించారు.

గంజాయి విక్రయాలు, వినియోగంపై ఉక్కుపాదం

ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గంజాయి సరఫరా చేస్తున్నా, విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా సమాచారం అందితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి సీఐ బి.సురేష్‌బాబు, ఇబ్రహీంపట్నం ఎస్సై జి.నవీన్‌కుమార్ హెచ్చరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నాసిరకంగా నిర్మించడానికి అవినీతే కారణం

కోరుట్ల ,ప్రభాతవార్త :

కాళేశ్వరం ప్రాజెక్టు నాసి రకం గా నిర్మించడంలో అవినీతి ప్రధాన కారణం కల్వకుంట్ల కుటుంబ సభ్యులు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఎద్దేవా చేశారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులోని పిల్లర్లు కుంగిపోయారని ఇందులో నీరు నిలువ చేస్తే ప్రమాదమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్ డి ఎస్ ఏ)ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిలువ చేయలేదని, నిలువ చేస్తే ప్రాజెక్టు కుప్పకూలుతుందన్నారు. అదే సమయంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి శ్రీపాద సాగర్ ప్రాజెక్ట్ ద్వారా ఎన్టిపిసి జంట నగరాల తాగునీటి అవసరాల కోసం తెలంగాణకు ఎంతో ఉపయోగపడుతున్న ప్రాజెక్ట్ అని ఈ ప్రాజెక్టు ద్వారాదిగ్విజయంగా జలాలను పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడను అనడం వల్ల వారి కుటుంబం కాళేశ్వరం ప్రాజెక్టులో చేసిన అవినీతిని వాళ్లే ఒప్పుకున్నరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మీ కుటుంబం 100 కోట్ల రూపాయల కాంట్రాక్టు తీసుకొని బినామీల ద్వారా నాసిరకంగా పనిచేసి ప్రాజెక్టు అద్వాన స్థితికి చేరుకొని నీటిని నిలువ చేయకుండా తెలంగాణ ప్రజలకు కుచ్చుటోపీ పెట్టినారన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంక్రీట్ నాణ్యత పరీక్షలు మాత్రమే చేసేటువంటి సంస్థ 54 మాత్రమే నాణ్యత ఉన్నదని ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా అవగాహన లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోయాలనే డిమాండ్ చేస్తున్నటువంటి కల్వకుంట్ల సంజయ్ కి అవినీతి ద్వారా ఏ విధంగా డబ్బు సంపాదించడం అనే విషయం



తెలిసినంతగా ఇంకే విషయం మీద కూడా విషయ పరిజ్ఞానం లేదని అర్థమవుతుందని కృష్ణారావు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల నుండి నేటి వరకు నిర్మించిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా కూలిపోలేదని, ఇది ప్రజల పట్ల మాకు మా పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో నిర్మించిన ఒకే ఒక్క ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్ట్ అని, ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి వేలాది కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించి కల్వకుంట్ల కుటుంబం తరతరాలకు తరగని అక్రమ సంపాదన ప్రజలను దోచి కూడబెట్టుకున్నదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొంతం రాజు, బెజ్జరపు శ్రీనివాస్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, వ సీద్, ముజ్ బీత్, ఫీజర్, ఖయ్యుమ్, చుమ్ము, అర్షత్ తదితరులు పాల్గొన్నారు .

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

– బిజెపి అధికార ప్రతినిధి కోడిపల్లి గోపాల్ రెడ్డి

కథలాపూర్, ప్రభాతవార్త:



అరుగలం శ్రమించే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి అన్నారు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సిరికొండలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా రైతులకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది.రైతు గ్యారెంటీ పేరుతో రాష్ట్ర రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది, గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం కూడా రైతులకు క్రాప్ లోన్స్ కు జీరో ఇంట్రెస్ట్ ఇవ్వక మోసం చేసిందన్నారు.రైతు గ్యారెంటీల్లో భాగంగా రైతులకు గరిష్టంగా ఇచ్చే 3 లక్షల రుణానికి జీరో ఇంట్రెస్ట్ కు రుణాలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న, ఇప్పటివరకు రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలకు జీరో ఇంట్రెస్ట్ ఇవ్వడం లేదు, రైతులు తీసుకునే వ్యవసాయ రుణాలకు సహకార సంఘాలు, కమర్షియల్ బ్యాంకులు, ఏడు శాతం వడ్డీని విధిస్తున్నారు . సక్రమంగా చెల్లించే రైతులకు కేంద్ర ప్రభుత్వం త్రీ పర్సెంట్ ఇంట్రెస్ట్ ను రైతుల ఖాతాలోకి నేరుగా జమ చేస్తుంది మిగిలిన నాలుగు పర్సెంట్ ఇంట్రెస్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమాన్ని చేస్తామని, ఆరు గ్యారెంటీలో భాగంగా రైతులకు చేస్తామన్న రుణమాఫీ పూర్తి స్థాయిలో ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదు . రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలను డిమాండ్ చేస్తున్నాం, మీ గ్రామాల్లో ఉన్న రైతులకు ఈ రుణమాఫీ జరిగిందా మీరు ఎక్కడ చర్చ పెడితే అక్కడికి రావడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉన్నది అదేవిధంగా రైతులకు రైతు భరోసా ఇవ్వడంలో, పనిముట్లు వ్యవసాయ పనిముట్లు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం, నిరక్ష్యంగా వ్యవహరిస్తుంది రైతులకు సరిపడా యూనియన్ సప్లై చేయడంలో విఫలమైన సందర్భంలో రైతులకు సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బద్రి సత్యం, కాసోజు ప్రతాప్, తోకల వినోద్, తెడ్డు మహేష్, ముంజ వెంకటేష్, వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందాపురానికి బస్సుసౌకర్యం కోసం కాంగ్రెస్ నాయకుల ధర్నా

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని గోవిందారం గ్రామానికి బస్సు సౌకర్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. బస్సు సమయాలను పునరుద్ధరించడంతో పాటు అదనంగా మరో బస్సును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.గతంలో జగిత్యాల డిపో నుంచి మేడిపల్లి భీమారం, దేశాయ్‌పేట గోవిందారం మోత్కురావుపేట మీదుగా రోజుకు నాలుగు ట్రిప్పులు బస్సులు నడిచేవని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం మారిన బస్సు మార్గాల కారణంగా గోవిందారం చేరుకోవడంలో విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పాత బస్సు సమయాలను పునరుద్ధరించి, అదనంగా మరో బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ



సర్పంచ్ పుల్లూరి ఉమారాణి దేవయ్య, ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో
ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జువ్వాడి కృష్ణారావు

మేడిపల్లి,ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జువ్వాడి కృష్ణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొండాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రిపల్లి స్వామిగౌడ్ తమ్ముడి కుమార్తె వివాహానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, శ్రీపతి దామోదర్, బద్దం రాజేందర్‌రెడ్డి, యాగండ్ల



శ్రీనివాస్‌గౌడ్, వై.మల్లేష్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



అనాథలకు అండగా.విద్యార్థులకు చేయూతగా
గోపాల్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా సామాజిక సేవా కార్యక్రమాల తో నిర్వహిస్తూ అనాథలకు అండగా, విద్యార్థులకు చేయూతగా నిలిచాడు ప్రముఖ వ్యాపారవేత్త, జిపిఎల్ కార్గో ఫార్వార్డర్స్ చైర్మన్ పడవల గోపాల్ కోరుట్ల పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తి చేసి వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదిగిన పడవల గోపాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని అల్లె సంగయ్య-సంజీవ్ స్ఫూర్తి సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథలకు బియ్యం, పప్పు, చక్కెర, వంట నూనె తదితర నిత్యావసర వంట సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్‌బుక్స్, పెన్నులను అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ పేదలు, అనాథలు, విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం ద్వారా సమాజానికి సేవ చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. గోపాల్ తన విద్యాభ్యాసం సాగిన ఆదర్శ విద్యాలయాన్ని, సమాజాన్ని గుర్తు చేసుకుంటూ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అల్లె సత్యనారాయణ, బోగ శ్రీధర్, దగ్గుల నర్సయ్య, తాటికొండ జ్ఞానేశ్వర్, ముదుల్కర్ శ్రీనివాస్, నేమూరి సంజీవ్, బోగ నవీన్, అల్లె సతీష్, నామాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బొంతు రామ్మోహన్ పై అభిమానం
చాటుకున్న ఒక నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



వేములవాడ రాజన్న భీమన్న దర్శనానికి వచ్చిన బొంతు రామ్మోహన్ వేములవాడ కీ వచ్చిన శుభ సందర్భంగా దర్శనం అనంతరం స్వామివారి వస్త్రంతో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్ సన్మానించారు. ఒక నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ వేములవాడ రాజన్న భీమన్న దర్శనానికి వచ్చిన శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి దర్శనం అనంతరం స్వామివారి వస్త్రంతో సన్మానించిన ఓదెల నరేష్ వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన సందర్భంగా చాలా సంతోషకరమైన విషయం అని వికలాంగుడు ఓదెల నరేష్ తెలిపారు . వేములవాడ రాజన్న భీమన్న ఆశీర్వాదంతో భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిగి ఉండాలని బొంతు రామ్మోహన్ ఫ్యామిలీ ఎల్లవేళలా సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని వికలాంగుడు ఓదెల నరేష్ భగవంతుడిని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

పాత ఎక్సైజ్ ఐడీ కార్డులు ఉండగానే కొత్త కార్డులు ఎందుకు?

గీత కార్మికుల్లో పెన్షన్ కొరకు అయోమయం

ఐడి కార్డు కోసం జిల్లా ఎక్సైజ్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు



సారంగాపూర్ ప్రభాత వార్త : గీత కార్మికుల పెన్షన్ విషయంలో కొత్త ఐడీ కార్డుల అంశం ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎక్సైజ్ శాఖ అధికారులే జారీ చేసిన ఐడీ కార్డులతో గీత కార్మికులు పెన్షన్‌కు దరఖాస్తు చేసుకుని, లబ్ధి పొందారు. అయితే ప్రస్తుతం ఆ పాత కార్డులు చెల్లవని, పెన్షన్ కోసం కొత్త ఐడీ కార్డులు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారని గీత కార్మికులు పేర్కొంటున్నారు. గీత కార్మిక పెన్షన్ కొరకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చేయూత పెన్షన్ లో గీత కార్మికులకు అవకాశం కల్పించింది అయితే సారంగాపూర్ మండలం లో ని పలు గ్రామాల యాభై సంవత్సరాలు దాటి న గీత కార్మికులు పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకుంటే గతం లో అబ్కారి శాఖ ఇచ్చినటువంటి ఐడి కార్డు లు ఉంటే దరఖాస్తు లు తీసుకోము కొత్త వి అయితే తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు ఎక్సైజ్ శాఖ అధికారులే గతంలో జారీ చేసిన కార్డులు అప్పట్లో చెల్లుబాటు కాగా, ఇప్పుడు అవే కార్డులు ఎందుకు చెల్లవనే ప్రశ్న గీత కార్మికుల్లో వ్యక్తమవుతోంది. గతంలో పెన్షన్ పొందేందుకు ఉపయోగపడిన కార్డుల స్థానంలో ఇప్పుడు కొత్త కార్డులు ఎందుకు అవసరం? పాత కార్డుల చెల్లుబాటు ఎందుకు నిలిపివేశారు? అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.

కొత్త కార్డుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కార్మికులు

కొత్త ఐడీ కార్డుల కోసం గీత కార్మికులు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఒకవైపు పెన్షన్‌కు సంబంధించిన దరఖాస్తు గడువు సమీపిస్తుండగా, మరోవైపు కొత్త కార్డులు అందకపోవడంతో తమకు పెన్షన్ దరఖాస్తు చేసే అవకాశం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గడువులోపు కార్డులు ఇస్తారా?

గీత కార్మికుల ప్రధాన ప్రశ్న ఇప్పుడు ఒక్కటే పెన్షన్ దరఖాస్తు గడువు ముగిసేలోపు కొత్త ఐడీ కార్డులు అందిస్తారా? కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి సకాలంలో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.గతంలో ప్రభుత్వం గుర్తించి, ఎక్సైజ్ శాఖ ద్వారా జారీ చేసిన ఐడీ కార్డులపై ఇంతకాలం పెన్షన్ పొందారు కొత్త పెన్షన్ దారులకు గీత కార్మికులకు ప్రస్తుతం కొత్త కార్డులు ఎందుకు తప్పనిసరి చేశారనే విషయాన్ని అధికారులు బహిరంగంగా వివరించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.పాత కార్డులు ఎందుకు చెల్లవు? కొత్త కార్డులు ఎందుకు తప్పనిసరి? గడువులోపు కొత్త కార్డులు అందుతాయా? అనే ప్రశ్నలకు జిల్లా ఎక్సైజ్ అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

రెండు రోజుల్లో చెల్లె కూతురు పెళ్లి
రోడ్డు ప్రమాదంలో పెద్దమ్మ, పెద్దనాన్న మృతి

-కన్యాదానం చేయాల్సిన వారే కాటికి పయనం

-వారి మృతితో కుటుంబంలో విషాదం

మానకొండూర్, ప్రభాతవార్త :

తన చెల్లె కూతురు పెళ్లి మరో రెండు రోజుల్లో ఉండగా ఆ పెళ్లికి పెద్దమ్మ,పెద్దనాన్న కన్యాదానం చేయాల్సి ఉండగా వివాహ వేడుకల కోసం ముందస్తుగా వెళ్లి పెళ్లి పనులను చూసుకోవడం కోసం తన బైక్ పై వెళుతుండగా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బుస జమున శంకర్ భార్యాభర్తలు ఇద్దరు అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన మానకొండూరు మండలం ఖాదర్ గూడెంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఖాదర్ గూడెం గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్ సమీపంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు బూస జమున శంకర్ మృతి చెందినట్లు మానకొండూర్ సిఐ శ్రీలత తెలిపారు. సిఐ తెలిపిన వివరాల



మేరకు...బొమ్మకల్ గ్రామానికి చెందిన బూస శంకర్,జమున దంపతులు మానకొండూర్ మండలం నిజాయితీగూడెం గ్రామంలో చెల్లెకూతురు వివాహానికి ద్విచక్ర వాహనం పై ఇద్దరు భార్యాభర్తలు వెళ్తుండగా ఖాదర్ గూడెం గ్రామ శివారలో చేరుకోగానే,మహీంద్రా తార్ వాహనం వెనుక నుండి వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు శంకర్,జమున వాహనంపై నుండి ఎగిరిపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం అందుకున్న మానకొండూర్ సిఐ శ్రీలత హుటా హుటిన సంఘటనా స్థలానికి చెరుకుని ప్రమాదానికి గల కార ణాలను స్థానికులను అడిగి తెలుసు కున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పెళ్లి కూతురు తల్లి గతంలోనే మృతి చెందింది. చెల్లె మృతి చెందడంతో పెద్దమ్మ పెదనాన్న పెళ్లికి పెద్దగా వివాహ వేడుకల్లో కన్యాదానం చేసి ఆశీర్వదించవలసిన వారే అనూహ్యంగా మృతి చెందడంతో ఆ కుటుం బంలో తీవ్ర విషాదం నెలకొంది.

అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా॥ సలువాజీ శ్రీధర్‌కు ఘన స్వాగతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది జగిత్యాల జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డా. సలువాజీ శ్రీధర్‌కి తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా. బి. ప్రకాష్, అసిస్టెంట్ డైరెక్టర్ డా. యస్. రామచంద్రుడు తదితరులు పాల్గొని డా. సలువాజీ శ్రీధర్ కి అభినందనలు తెలిపారు.అసోసియేషన్ తరఫున జిల్లా అధ్యక్షురాలు డా. మనీషా పటేల్ కొమ్మెర,రాష్ట్ర వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. బద్దం రాజేందర్ రెడ్డితో, జిల్లా జనరల్ సెక్రటరీ డా. గొల్లె అశోక్, జాయింట్ సెక్రటరీ డా. సైంద్ల రాకేష్ లతో పాటు వివిధ మండలాలకు చెందిన వైద్యులు డా. సి.హెచ్. సంతోష్ కుమార్, డా. జి. నరేష్, డా. కె. తిరుపతి, డా. డి. రవీందర్, డా. డి. వేణుగోపాల్ పాల్గొని డా. సలు వాజీ శ్రీధర్‌కి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు



మాట్లాడుతూ, డా. సలువాజీ శ్రీధర్ అనుభవం మరియు సేవా దృక్పథంతో జగిత్యాల జిల్లాలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు. రైతులు, పశుపోషకులకు మెరుగైన పశువైద్య సేవలు అందించడంతో పాటు శాఖా కార్యక్రమాల అమలులో మరింత పురోగతి సాధించాలని కోరారు.డా. సలు వాజీ శ్రీధర్ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణిస్తూ, జగిత్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

జడమ్ విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన

నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త

పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులచే ఆదివారం వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు తమ విషయోపాధ్యాయులు వరి పండించే విధానం సవివరంగా వివరించారు. తరగతి గదిలో బోధనే కాకుండా, బయటి వాతావరణం, ప్రకృతి, సమాజం ద్వారా నేర్చుకునే విధానం విద్యార్థులలో సృజనాత్మకతను అనుభవ పూర్వక అభ్యాసాన్ని, ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపకరిస్తుందని తెలియజేశారు. వ్యవసాయ ప్రాముఖ్యత దానివల్ల రైతుల కష్టనష్టాలు వారి కష్టం యొక్క విలువ, ప్రజల కోసం ఆహారాన్ని అందించడానికి వారు పడే తపన, కష్టనష్టాలకు ఓర్చి తమ పిల్లలకు భావి జీవితాన్ని అందించాలనే పట్టుదల రైతులతో పాటు తమ తల్లిదండ్రుల్లో కనబడుతుందని వారు తెలిపారు

కారు బోల్తా పడ్డ సంఘటనలో
మరో ఇద్దరు మృతి
-మూడు చేరిన మృతుల సంఖ్య

చందుర్తి ఆగస్టు 23: ప్రభాతవార్త





చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో పెద్దమ్మ ఆలయం వద్ద మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడ్డ సంఘటనలో ఆదివారం ఆసుపత్రి లో చికిత్స పొందు మరొ ఇద్దరు మృతి చెందారు. చందుర్తి ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి మహమ్మద్ సాదుల్లా కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు తమ స్వంత కారులో చందుర్తిలో బంధువుల హల్దీ వేడుక కార్యక్రమానికి వస్తున్నారు. లింగంపేట గ్రామ శివారులోని సాదుల్లా నడుపుతున్న కారు అతి వేగంతో అదుపుతప్పి ఒక్కసారిగా పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తు భార్య హసీనా (44) శనివారం రాత్రి మృతి చెందగా, ఆదివారం తెల్లవారు జామున భర్త సాదుల్లా, రాత్రి మరో మహిళ హసీనా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కారు ప్రమాదంలో రిమషా తో సహా మరో ఇద్దరు హసీనా, సమీరాలు తీవ్రంగా గాయపడగా 108 అంబులెన్స్‌లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఏది ఏమైనా కారు బోల్తా పడ్డ సంఘటన రెండు మండలాల్లో విషాదం నింపింది.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగి నాగునూరు రఘు మనుమరాలు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు.కటారి లక్ష్మణ్ రావు కరీం నగర్ డెయిరీ డిస్ట్రిబ్యూటర్ అన్న కటారి చంద్ర ప్రకాష్ గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు.వెంట నాయకులు దయల శంకర్ శరత్ రావు తదితరులు ఉన్నారు.

ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

రిటైర్డ్ టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా, జోనల్ గౌరవాధ్యక్షులు, ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రమణారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు తోగోటి గంగాధర్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కస్తూరి సుధాకర్, జగిత్యాల డిపో అధ్యక్షులు రాజేశం, కోశాధికారి ఎం.ఎల్. రెడ్డి, జిల్లా నాయకులు ముదిగంటి సంతోష్ రెడ్డి, పల్లెర్ల ప్రభాకర్, మారిశెట్టి బాలరాజు, దేవయ్య, వి.కె. రావు, దేవేందర్, ఎన్.ఆర్. చందర్, బి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



సొంత ఊరికి ఎంతో కొంత... జన్మభూమి సేవలో ప్రవాసులు

◆ గల్ఫ్ దేశాల పేరిట స్వచ్ఛంద సంస్థలు

మల్లాపూర్,ప్రభాతవార్త:



ఉపాధికోసం ఊరోదిలిన.. కష్టాల కడలిలోఉన్న.. జన్మభూమిని మరువకుండా తోచినంత సాయం చేస్తూ ఆయువకుల ఆదర్శంగా నిలుస్తున్నారు. మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల యువకులు గల్ఫ్ దేశాల్లో పని చేసుకుంటూనే స్వస్థలాలకు తమవంతు సేవలందిస్తున్నారు. వివిధ దేశాల పేర్లతో సేవాసమితులు ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధిలో మేము సైతం అంటున్నారు. తాము సంపాదించడమే కాదు సొంత ఊరికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలని తపన ఎంతోమందికి స్ఫూర్తినిస్తుంది. మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో గల్ఫ్ దుబాయ్ సేవాసమితి సభ్యులు తమ గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్న ఉంటే ఆర్థిక సాయం చేస్తున్నారు.ఇటీవల రత్నాపూర్ గ్రామానికి స్వర్గ రథం లేకపోవడంతో సుమారు నాలుగులక్షల 50వేల విలువగల స్వర్గవతాన్ని గ్రామపంచాయతీకి అందజేశారు. అలాగే దుర్గామాత షెడ్డు ఏర్పాటు చేశారు. సుమారు బస్టాండ్ నిర్మించడమే కాకుండా పంచాయతీకి బాడీ ఫ్రీజర్ అందించారు.



గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాలకు 5లక్షల నుంచి ఎన్ని లక్షల వరకు ఆర్థిక సాయం అందించారు.మల్లాపూర్ మండలం వేంపల్లి వెంకట్రావుపేట్ గ్రామాలలో దుబాయ్ సేవ సమితి బృందం పేరిట ఏర్పాటు చేసిన గ్రామంలో ఇంతవరకు సుమారు 150 కుటుంబాలకు అత్యవసరంగా ఆర్థిక సాయం చేసినారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు అలాగే బాడీఫ్రీజర్ ఏర్పాటు చేశారు.అలాగే బిట్ల నరేష్ సరోజ దంపతులు నగదు అందజేశారు.గ్రామాల్లో ఇతర ఇబ్బందులకు ముందున్నామని గల్ఫ్ యువకులు అంటున్నారు.

విదేశాల్లో ఉంటూనే కార్యక్రమాలు : చింతలపేట గ్రామంలో చింతల్ పేట రమేష్ అనే వ్యక్తి సుమారు 5000 మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామంలో బస్సు షెల్టర్,జాతిపిత ఉద్యమకారుల విగ్రహాల ఏర్పాటు,ముఖ



ద్వారం ఏర్పాటు సౌదీ దుబాయ్ సేవా సంఘాలు ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తున్నారు.గొర్రెపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్ గ్రామంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల కోసం సుమారు మూడు లక్షల అందజేశారు. స్టేజి షెడ్డు నిర్మించారు.గ్రామంలోని శివాజీ విగ్రహానికి అధిక నిధులు సౌదీ దుబాయ్ సేవా సంఘం సభ్యులు అందజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నిరుపేద కుటుంబాలకు పుస్తకాల పంపిణీ తో పాటు నిత్యవసర వస్తువులు అందజేశారు. యువకులు దుబాయ్ సౌదీలో ఉంటూనే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.గల్ఫ్ జేఏసీ ఏర్పాటు చేయాలంటూ నిర్వహించిన కార్యక్రమానికి సహకరించారు.





పెనుకుల అశోక్ ,

గల్ఫ్ జేఏసీ సమితి అధ్యక్షులు :

గత పది సంవత్సరాల నుండి గల్ఫ్ సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయం లో సుమారు 150 మందికి అవసర సరుకులతో పాటు నగదు అందజేయడం జరిగింది అలాగే దుబాయిలో తెలుగు వారికి ఎలాంటి ఆపద జరిగిన అందుబాటులో ఉంటున్నాం.

చింతలపేట రమేష్, గల్ఫ్ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ :

గత 20 సంవత్సరాల నుండి సుమారు 5000 యువకులకు ఉపాధి కల్పించి గ్రామాల్లోని బస్సు షెల్టర్ అలాగే ద్వారం విగ్రహాలు మహానధన కార్యక్రమాలు నిర్వహించాను మరిన్ని సేవలు చేయటానికి ముందు ఉంటానని అన్నారు.

ఇబ్రహీంపట్నం మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మెట్‌పల్లి డివిజన్ / ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, ఫకీర్‌కొండాపూర్,డబ్బా గ్రామాల్లో మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు పుప్పాల లక్ష్మి, పోనుకంటి వెంకట్, జీపీఓ శ్రీధర్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం శుభపరిణామమన్నారు.గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు,ఉన్న కార్డుల్లో కొన్ని తొలగించబడిన పరిస్థితి ఏర్పడిందని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి అధికంగా నిధులు



తీసుకువస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి,వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా 20 సీసీ కెమెరాల ప్రారంభం

నల్గొండ టౌన్ ఆగష్టు 23, ప్రభాత వార్త:



నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయటానికి నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 18వ వార్డులో ఈరోజు 20 సీసీ కెమెరాలను ప్రారంభించారు.మాజీ కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలను నల్గొండ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ శివరాం, నల్గొండ టూ టౌన్ సీఐ ఆదిరెడ్డి మరియు నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ సబ్ డివిజన్ డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా మరియు నేరస్తులను త్వరగా గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ప్రజా భద్రత దృష్ట్యా నల్గొండ టూ టౌన్ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మాజీ కౌన్సిలర్ శ్రీమతి గడిగ హిమబిందు, శ్రీ గడిగ శ్రీను గార్లను పోలీస్ అధికారులు అభినందించారు. ప్రజల భాగస్వామ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి నేర రహిత సమాజం కోసం కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

మెట్‌పల్లి వార్త

రైతు సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చౌగాని సీతారాములు

మిర్యాలగూడ, ఆగస్టు 23 ప్రభాతవార్త.



నవంబర్ 18 నుంచి 21వరకు నల్గొండలో నిర్వహించ తలపెట్టిన రైతుసంఘం జాతీయ రైతు మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చౌగాని సీతారాములు కోరారు. ఆదివారం అడవిదేవులపల్లిలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పోరాటాలగడ్డ నల్లగొండలో ఏర్పాటు చేసిన మహాసభలకు ప్రతి గ్రామం నుండి ఊరికి ఒక బండి ఇంటికి ఒక మనిషి చొప్పున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 1500 మంది ప్రతినిధులు హాజరయ్యే సభకు లక్ష మందిని సమీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభ విజయవంతానికి తమవంతు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జిట్టంగి సైదులు, మండల కమిటీ సభ్యులు సైదా నాయక్, హనుమంతు, కోటేష్, సేవ, లీలా భారతి, రామతులషమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణ పుత్ర ఏకాదశి వ్రతములు, అర్చనలు, అభిషేకములు

మేళ్ళచెర్వు ,ఆగస్టు 23, ప్రభాతవార్త:



స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి శ్రీ గోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం శ్రావణ పుత్ర ఏకాదశి సందర్భంగా వ్రతములు, అర్చనలు, అభిషేకములు, వివిధ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో దేవాలయాలలో భక్తుల నివాస గృహాలలో శ్రావణ ఏకాదశి వ్రతములను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణువర్ధన శర్మ, శివ దనుంజయ శర్మ, భాను కిరణ్ శర్మ, సాయి మహేష్ వర్మ, నరగిరినాథుని నర్సింహాచార్యులు, రంగ భట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తులు వెంకట ప్రసాదాచార్యులు, చెట్టూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషాచార్యులు, కూనెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన రామావత్ రవి నాయక్

పెద్దవూర ఆగస్టు 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోట్టి వాని తండా గ్రామ వాస్తవ్యులు రమావత్ నాగ ఏకైక కూతురు వెన్నెల రమేష్ నూతన వధూవరులను ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ పెద్దవూర ఎస్టి సెల్ అధ్యక్షులు రామావత్ రవి నాయక్ ఆశీర్వదించారు.

చింతలపల్లిలో అధ్వాన్నంగా రోడ్డు బురదమయంగా మారిన గ్రామ రహదారి

- వర్షానికి చిత్తయిన రోడ్డు నరకం చూస్తున్న గ్రామస్తులు
- చింతలపల్లి గ్రామంలో ప్రధాన రోడ్డు దుస్థితి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:





తంగళ్ళపల్లి మండలం కస్బేకట్కూరు గ్రామ పరిధిలోని చింతలపల్లి గ్రామంలో రహదారి పరిస్థితి అధ్వాన్నంగా మారింది.ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలోని ప్రధాన రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి, గుంతలు పడి నీరు నిలిచిపోయింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షాకాలం వస్తే చాలు ఈ రోడ్డు పై నడవడం కష్టంగా మారుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగునీరు పోవడానికి సరైన డ్రైనేజీ లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని అన్నారు.నీరు నిల్వ ఉండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిఅధికారులు,ప్రజాప్రతినిధులు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మూడు తరాలకు అటెండర్ గా సేవలందించిన అలువాల హనుమయ్య మృతి చెందడం చాలా బాధాకరం

- సుంకె రవిశంకర్మాజీ ఎమ్మెల్యే

బోయిన్పల్లి, ప్రభాతవార్త:

బోయిన్ పల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు అలువాల రాజయ్య తండ్రి హనుమయ్య అనారోగ్యంతో మృతి చెందగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నివాళులర్పించారు.అనంతపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో అటెండర్గా ఎన్నో సంవత్సరాలు సేవలందించి, ఉపాధ్యాయులకు సహకరిస్తూ, విద్యార్థుల పట్ల ఎంతో ఆప్యాయతతో తన బాధ్యతలను నిర్వర్తించిన శ్రీ అలువాల హన్మయ్య మరణం ఎంతో బాధాకరమని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు.పాఠశాల పట్ల అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు, మంచితనం ఆప్యాయతను, ఆయన చేసిన సేవలకు బిఆర్ఎస్ పార్టీ తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాము.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరారు. వారి వెంట మాజీ మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి



గుంటి శంకర్ సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నం సాగర్, బిఆర్ఎస్ నాయకులు మల్లారపు చందు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం: జయవరం సర్పంచ్ ఎండ్రియాల ప్రసాద్

- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సత్కారం

వేములవాడ రూరల్,ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ నాయకులు నూతన పాలకవర్గానికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి: సంఘ నాయకులుఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. సర్పంచ్ ఎండ్రియాల ప్రసాద్ నాయకత్వంలో జయవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుండాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం:సత్కారం అనంతరం గ్రామ సర్పంచ్ ఎండ్రియాల ప్రసాద్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో సన్మానించిన ముదిరాజ్ సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో



ముదిరాజ్ కులస్తుల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చారు.

పారదర్శక పాలనే మా లక్ష్యం: ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా కృషి చేస్తానని సర్పంచ్ చెప్పారు. పక్షపాతం లేకుండా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అవోపా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండల అవోపా నూతన అధ్యక్షులు గా హుజురాబాద్ పట్టణానికి చెందిన అయిత లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం శ్రావణమాసం సందర్భంగా వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శి గా పుల్లూరి శ్రీనివాస్, కోశాధికారిగా గౌరిశెట్టి స్నాబమూర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అవోపా జిల్లా అధ్యక్షులు కొమరవెల్లి వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో అవోపా నాయకులు శివ నాథుని ఈశ్వరయ్య, శివరాత్రి ఈశ్వరయ్య, రాజ మొగిలి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ సేవా కార్యక్రమాలు... అవోపా ఆధ్వర్యంలో అనేక సేవా



కార్యక్రమాలు, ఆర్యవైశ్యులకు గుర్తింపునిచ్చే కార్యక్రమాలు చేపడతామని నూతన అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు.

శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఘనంగా ప్రత్యేక పూజలు

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 23 (ప్రభాత వార్త):

శ్రావణమాసం ఏకాదశి ఆదివారం సందర్భంగా అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి భక్తులు తెల్లవారుజాము నుంచే తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అలంకరణ, అర్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సౌర హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్, రజిత, గణపురం నరేష్, ఇంద్రారెడ్డి, అర్చకులు భీమ్ పాండే, అంకిత పాండే తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కుంకుమ పూజలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ సర్వేశాం ఏకాదశిని పురస్కరించుకొనిసిరిసిల్ల గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలోగీతా పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు.అనంతరం మహిళల చేత శ్రావణ మహాలక్ష్మి కుంకుమ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారిని పల్లకిలో గిరి ప్రదక్షణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాలను పరామర్శించిన మాజీ విప్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని నర్సక్కపేట గ్రామములో అనారోగ్యంతో ఉన్న మళ్ళారెడ్డి,భగవాన్ రెడ్డిలను మాజీ విప్ ఆరెపల్లి మోహన్ ఆదివారం పరామర్శించి బాగోగులు తెలుసుకున్నాడు. అంతే కాకుండా గాలిపెల్లిలో ముత్యాల మళ్ళారెడ్డి, బాబు,సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించగా వారిని పరామర్శించారు.వారికి ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు పాల్గొన్నారు.

కుటుంబాలను పరామర్శించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని వెంకట్రావుపల్లెలో అనారోగ్యంతో ఉన్న ఎండ్ర చందన్ తండ్రి మల్లయ్యను తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ ఆదివారం పరామర్శించారు.అంతే కాకుండా ఇటీవల సిరికొండలో మరణించిన తడిసిన ముత్తయ్య కుటుంబాన్ని,దాచారంలో కుడుముల నాగరాజ్ తండ్రి కుడుముల రాజయ్య చనిపోగా వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు చంద్ర మోళి,సీనియర్ నాయకులు గజ్జల రాజశేఖర్, కూనబోయిన లక్ష్మణ్, జ్ఞానేశ్వర్, బాలకిషన్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం సాయంత్రం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ముస్తాఫానగర్ గ్రామానికి చెందిన చిలుక లింగం (50) చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కూతురి వివాహానికి చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడినట్లుగా కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతునికి భార్య దేవవ్వ కుమారుడు కూతురు కలిగి ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న సీపీఎస్ ఉద్యోగుల భారీ బహిరంగ సభకు జగిత్యాల జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆదివారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,60,000 మంది సీపీఎస్ ఉద్యోగుల ప్రధాన ఆకాంక్ష అయిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ జన జాగరణ సభను ఏర్పాటు చేశారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత భద్రత కరువైందని, తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్, ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్, కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ఉద్యోగులందరూ కలిసికట్టుగా పోరాడాలని, ప్రభుత్వం స్పందించి పాత



పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బొల్లం ఆంజనేయులు, చుక్క కిరణ్ కుమార్ , సందుపట్ల రమేష్, మిట్టపల్లి సాయిరెడ్డి, బోయిని సురేష్ సయ్యద్ అబిద్,భోగ శీను , బండారి సతీష్ , సిర్ర శ్రీను, ఉస్కుమల్ల జనార్ధన్, బండారి రాజు, సందరికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

జగిత్యాల జిల్లా కవులకు హైదరాబాద్‌లో ఘన సన్మానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



హైదరాబాద్ సమీపంలోని రామోజీ ఫిలిం సిటీ వద్దగల దేశముఖి గ్రామంలో జన జాగృతి కళా సమితి 11వ వార్షికోత్సవ వేడుకలు,జాతీయ కవి సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు.గ్రూప్ అడ్మిన్ ముక్కెర సంపత్ అధ్వర్యంలో,గ్రేటర్ హైదరాబాద్ గ్రూప్ నిర్వాహకురాలు కవిత భేతి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్,ఫిల్మ్ క్రిటిక్,గద్దర్ అవార్డు గ్రహీత పొన్నం రవిచంద్ర,ప్రముఖ సినీ గేయ రచయిత మోనశ్రీ మల్లిక్,తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు మామిడి హరికృష్ణ,ప్రజా గొంతుక ఛానల్ నిర్వాహకురాలు నిర్మల,పొన్నాల బాలయ్య,మాడ్గుల ప్రభాకర్,నూకల అశోక్ యాదవ్,ఖిబలగంఖి సినిమా నటుడు సత్యం తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసి మేల్కొలిపే గొప్ప శక్తి కవిత్వానికి ఉందని కొనియాడారు.సమాజంలో నెలకొన్న పలు సమస్యలు, రుగ్మతలను ఎత్తిచూపుతూ ప్రజలలో ఆలోచన రేకెత్తించేలా రచనలు చేయాల్సిన గురుతర బాధ్యత కవులు, రచయితలపై ఉందన్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,మహారాష్ట్రలతో పాటు అమెరికా నుండి కూడా పలువురు కవులు,కవయిత్రులు పాల్గొన్న ఈ సమ్మేళనంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కవులు మార విజయలక్ష్మి,లక్కరాజు శ్రీలక్ష్మి,వోదెల గంగాధర్ లను నిర్వాహకులు శాలువా, జ్ఞాపిక,ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు.సన్మానం పొందిన జగిత్యాల జిల్లా కవులను ఖికళాశ్రీఖి అధినేత గుండేటి రాజు,మాడిశెట్టి శ్రీనివాస్,మద్దెల సరోజన,అయిత అనిత,ఎర్రోజుల రాజమోళి,సంద రాజయ్య,కట్ట వేణు,నాలువల అశోక్, బండి విజయ్ తో పాటు పలువురు సాహితీ అభిమానులు,రచయితలు ప్రత్యేకంగా అభినందించారు.

మహిళ మృతిపై జీవన్ రెడ్డి ఆవేదన

-బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామ శివారులో రామక్క అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విషయం తెలిసిన వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే పేద మహిళ ఉదయాన్నే పనికి వెళ్తున్న సమయంలో ఇలాంటి ఘటనకు గురికావడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పోస్టుమార్టం అనంతరం జరిగే రామక్క అంతిమ సంస్కారాలకు ఆయన ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో మానవత్వ విలువలు పూర్తిగా క్షీణించిపోతున్నాయని ఆందోళన చెందారు.దొంగతనం లేదా మరేదైనా నేరపూరిత ఉద్దేశంతో వచ్చిన నిందితులను రామక్క గుర్తుపట్టి ఉంటుందని,తమ ఉనికి



బయటపడుతుందనే భయంతోనే ఆమెను గొంతు నులిమి హత్య చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.పోస్టుమార్టం నివేదిక వచ్చాక పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు.ఈ ఘటనతో తిమ్మాపూర్ గ్రామంలో, ముఖ్యంగా దళిత వర్గాలలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని అన్నారు.కష్టపడి జీవించే వ్యవసాయ కూలీలకు రక్షణ లేకుండా పోవడం తీవ్రంగా ఖండించదగిన విషయమని స్పష్టం చేశారు.పోలీసులు ఈ కేసును సవాలుగా తీసుకుని,సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినాతి కఠినంగా శిక్షించాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సరైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: జిల్లా లోని జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల డివిజన్ల మండలాలకు చెం దిన నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల ఫిర్యాదుల వారి కొడు కులు, కూతుర్లు, కోడళ్ళను ఆదివారం పిలిపించి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వృద్ధుల చట్టం వివరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లి దండ్రులను పోషణ, రక్షణ బాగోగులు మా భాద్యతే



నని అఫిడవిట్స్ సమర్పించి వెంట తీసుకెళ్లారు.తమకు భోజన సౌక ర్యం కల్పించి, తమ సమ స్యలు పరిష్క రించిన హరి అశోక్ కుమార్‌కు ఆ వృద్ధ తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కౌన్సి లింగ్‌లో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. సీ. హన్మంత్ రెడ్డి, పూసాల అశోక్ రావ్, గౌరిశెట్టి విశ్వనాథము, వెల్ముల ప్రకాష్ రావు, బొల్లం విజయ్, కరుణ, విజయలక్షి మ్మ లు పాల్గొన్నారు.

లూసియానా యూనివర్సిటీ 2026 డాక్టరేట్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: సమాజంలో ఉత్తమ సేవలు అందించిన వారికి లూసియానా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డు, డాక్టర్ భీమ్ రావ్ ఇంటర్నేషనల్ అవార్డు,లార్డ్ బుద్ధ ఇంటర్నేషనల్ అవార్డు లను



సెప్టెంబర్ 6వ తేదిన ఆదివారం రోజున పూనేలో యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందిం చనున్నట్లు లూసియానా యూనివర్సిటీ కో ఆర్డినేటర్ డా.కాయితి శంకర్ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30 తేదిలోగా దరఖాస్తులను 9491322556 నెంబర్‌కు అందించాలని కోరారు.



జిల్లా అధ్యక్షుని హోదాలో హైదరాబాద్‌లో పవిత్ర కలశం స్వీకరణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన"కలశ వందన అభియాన్" కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పక్షాన జగిత్యాల జిల్లాకు కేటాయించిన పవిత్ర కలశాన్ని జిల్లా అధ్యక్షుని హోదాలో నారపాక అశోక్ స్వీకరించారు. సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ బోధనలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పవిత్ర కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తరఫున పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు అశోక్ తెలిపారు.సమాజంలో సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం కోసం సంత్ గురు రవిదాస్ మహారాజ్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరికీ చేరేలా కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని నారపాక అశోక్ పేర్కొన్నారు.ఈ"కలశ వందన అభియాన్" కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి సంటి మహేష్, జిల్లా నాయకులు కొత్తూరి అంజి, ఓరుగంటి రాకేష్ తదితర ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

ఎద్దు గానుగ నూనె తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ పొలాస శివారులో తిప్పన్నపేట్ మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఎద్దు గానుగ నూనె మహాలక్ష్మి ప్రెసెస్ అండ్ ఫుడ్‌ఖి కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.నేటి యువత, మహిళలు నూతన సాంకేతికతను ఉపయోగిస్తూ స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు.పాతకాలపు సహజసిద్ధమైన గానుగ నూనెల వాడకం ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని,ఆహార కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విదేశాల నుండి వంట నూనెల దిగుమతులు తగ్గాల్సిన అవసరం ఉందని,రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా లాభసాటి ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు రౌతు గంగాధర్,అంకం సతీష్ నారాయణ, నరేష్, గంగారెడ్డి, జయరాం,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించాలి

-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:





క్యాన్సర్ ను తొలిదశలో గుర్తిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని, క్యాన్సర్ బారినపడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హై స్కూల్ ఆవరణలో హైదరాబాద్ వారి అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతు న్నాయన్నారు. ఆసుపత్రులకు వస్తున్న కేసుల్లో ఎక్కువ శాతం మూడో, నాలుగో దశకు చేరుకున్నవేనని, తొలిదశలో గుర్తించిన కేసులు చాలా తక్కువగా ఉంటున్నాయని తెలిపారు. క్యాన్సర్‌పై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం, వ్యాధి లక్షణాలను ప్రారంభంలోనే గుర్తించక పోవడం, వైద్య పరీక్షలు చేయించుకోవడం , నిరక్ష్యం చేయడం వల్లే వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని దీంతో ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.ప్రజలు క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిరక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తుగా గుర్తిస్తే మెరుగైన చికిత్స తో వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని తెలిపారు.క్యాన్సర్ బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన వారికి రూ.10 లక్షల వరకు వైద్యసేవలు అందుతున్నామని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలోని క్యాన్సర్ బాధితుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా తనవంతు బాధ్యత తీసుకుంటానని, ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

-క్యాన్సర్ పేషెంట్లకు అందుబాటులో వైద్యం

-అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్

మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కవ్వంపల్లి అనురాధ

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మానకొండూరు నియోజకవర్గం లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కవ్వంపల్లి డాక్టర్. అనురాధ తెలిపారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించి వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిరక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే నిరక్ష్యం చేయకుండా నివుణులైన వైద్యులను సంప్రదించాలని కోరారు. పైలెట్ ప్రాజెక్టుగా మానకొండూరులో వైద్య శిబిరం నిర్వహించామని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులోనూ అన్ని మండలాల్లో నిర్వహిస్తూ ప్రజలకు వైద్య అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన వైద్య సేవలను అందిస్తామని డాక్టర్ కవ్వంపల్లి అనురాధ తెలిపారు.

-అంకిత్ వైద్య శిబిరానికి వెల్లువెత్తిన ఆదరణ

మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్లో ఆదివారం అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు భారీగా వైద్య శిబిరానికి తరలివచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మూడు రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఎం.ఎన్.జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ హైదరాబాద్ ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రం వారు క్యాన్సర్ క్లీనింగ్ టెస్టులు నిర్వహించగా, రేకుర్తి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్, ఊటూరు, దేవంపల్లి, గట్టుదుద్దనపల్లి సొసైటీ చైర్మన్లు నాగిశెట్టి నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, గంగుల రామ్ రెడ్డి, మండల సర్పంచులు పెంచాల కిషన్ రావు, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎడ్ల సత్యనారాయణ, మండల నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, రేవెల్లి రాజలింగం, కోండ్ర సురేష్, గుడాల మహేందర్, మందల బక్కారెడ్డి దూలం దేవేంద్ర స్వామి, తోట శ్రీనివాస్, రామడుగు హరీష్ , గొల్లెన కనుకవ్వ, గొల్లెన కొమురయ్య, కలవేని శ్రీనివాస్, కొండ్ర సంపత్, కనకం కుమార్, నెలవేని సదానందం, నెలవేణి కుమార్, ముక్కెర సతీష్,ఆరెల్లి సాయి, మహిళలు,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ అధ్యక్షులుగా ఎర్రోజు వేణుగోపాల్ ఏకగ్రీవ ఎన్నిక

-నూతన కార్యవర్గాన్ని అభినందించిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎర్రోజు వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన నూతన కమిటీ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గుర్రాల వీరేశం, కోశాధికారిగా గున్నాల శ్రీహరి, గౌరవాధ్యక్షులుగా ఎం. శంకర్, గౌరవ సలహాదారులుగా కర్నాటి రవి కుమార్, ఉపాధ్యక్షులుగా కొమ్ము కరుణాకర్, పోగుల విజయ్ కుమార్ ఎన్నికయ్యారు.సహాయ కార్యదర్శులుగా చొప్పరి నర్సయ్య, గసికంటి కుమారస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆషాడం తిరుపతి, కొలేటి సంపత్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా మెరుగు సంతోషం, లక్కెపురం సత్యనారాయణ, పాముకుంట్ల ప్రభాకర్ రెడ్డి, వి. తిరుమల్ రావు, నూనె మల్లేష్, కారుపాకల రామస్వామి, నీలం అంజయ్య, నీలారపు రాజన్న, సింగరవేని కనుకయ్య, తీగల రాజయ్య, బొడ్డుపల్లి లక్ష్మయ్య, బొల్లం సతీష్, రాజమౌళి, కుమారస్వామి, ఎస్. రవి కుమార్, ఎం. రాములు, జంగ సత్యనారాయణ రెడ్డి, మహమ్మద్ తాజ్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు, కమిటీ ప్రతినిధులకు స్థానిక సభ్యులు, పలువురు ముఖ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు విస్తృతంగా పాల్గొన్నారు.

మిలాద్‌ఉన్‌నబీ వేడుకల్లో రక్తదాన శిబిరం

-పాల్గొన్న బిఆర్ఎస్ నేత రాకేష్

-ఆపదలో ఉన్న వారికి రక్తదానంతో ప్రాణదానం

-డాక్టర్ చిరుమిల్ల రాకేష్



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి గార్డెన్స్‌లో మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఎస్టిఎస్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ హాజరై రక్తదాతలను అభినందించారు. మహమ్మద్ ప్రవక్త గారి జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు డి. రఫీయుల్లాఖాన్, కార్య దర్శి సయ్యద్ సల్వాఉద్దీన్, కౌన్సిలర్లు అష్రాఫ్, అబ్బా ఖాన్, సయ్యద్ మస్రత్, డాక్టర్ అజీజ్, బాబు, కన్నె శివ, ఫణిందర్, కె. అశోక్, మల్లేష్, రమేష్ పాల్గొన్నారు

కరీంనగర్ వార్త

ఆడబిడ్డ ఇంటికి కొత్త వెలుగు

-పేదింటి గృహప్రవేశానికి 'వెలిచాల' కానుక

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇల్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకునే ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి తనవంతుగా ఇండక్షన్ స్టవ్ లేదా బోళ్ల సెట్ అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ప్రకటించారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామానికి చెందిన పల్లె జగదీష్‌శిరీష దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆదివారం హాజరైన ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపి ఇండక్షన్ స్టవ్‌తో పాటు బోళ్ల సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. రేకుల షెడ్లు లేదా అసంపూర్తి ఇళ్లతో ఉన్న అర్హులకు కూడా ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.చామనపల్లిలో పద్మశాలీ, గౌడ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న రాజేందర్‌రావు సంఘ భవన నిర్మాణాలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇరుకుల్లలో విజయలక్ష్మి-రామ్‌రెడ్డి దంపతుల ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేసి, నెలలోపు నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంస్కృత భాషకు ప్రాచుర్యం కల్పించేలా కృషి చెయ్యాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



భారతీయ సంస్కృతి సంప్ర దాయాలను పరిరక్షించు కుంటూ, అన్ని భాషలకు మూలధారమైన సంస్కృత భాషకు ప్రాచుర్యం కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ చిటన్నోజు రాజనర్స య్యాచార్యులు పిలుపు ని చ్చారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీవెంక టేశ్వర జూనియర్ బాలి కల కళాశాల ఆధ్వర్యంలో సంస్కృత భాష విశిష్టతను, భారత సంస్కృతి గొప్పతనాన్ని ప్రజల కు చాటిచెప్పే ఉద్దేశంతో విద్యార్థినులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.అధ్యాపకుడు మహీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. "సంస్కృత శిక్షా సంస్కృతి రక్షా" అనే నినాదాలతో, ఆకర్షణీయమైన ప్లకార్డులను ప్రదర్శిస్తూ "భారతదేశం వర్ధిల్లాలి, సంస్కృత భాష పరిఢవిల్లాలి" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. శోభాయాత్రలో విద్యార్థినులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, వరప్రసాద్, సంతోశ్ రెడ్డి, హరికృష్ణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపాలి

- మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

- జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ సంఘీభావం

జమ్మికుంట/హుజురాబాద్,ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ, పల్లెల గళాన్ని వినిపించే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై అడ్డంకులు సృష్టించడం దారుణమైన చర్య అని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపాలని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. హుజురాబాద్‌లో జర్నలిస్టులకు గతంలో కేటాయించిన ఇళ్ల స్థలాలపై కాంగ్రెస్ నేత గూడూరు స్వామిరెడ్డి కోర్టులో కేసు వేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన పెద్దిరెడ్డి, జర్నలిస్టుల న్యాయమైన పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటించారు. అంతకుముందు జర్నలిస్టులు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ... మూడేళ్ల క్రితమే నిబంధనల ప్రకారం ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలాలు కేటాయించిందని గుర్తు చేశారు. పట్టాలు పొందిన జర్నలిస్టులు ఒక్కొక్కరు రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు వెచ్చించి గదులు నిర్మించుకుని, విద్యుత్ సౌకర్యం సైతం సమకూర్చుకున్నారని తెలిపారు.ఆ స్థలాలను నివాస యోగ్యంగా మలుచుకుం టున్న తరుణంలో కావాలని కేసులు వేసి వేధించడం తీవ్ర అన్యాయమన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తే జర్నలిస్టులే నేడు తమ హక్కుల సాధన కోసం రోడ్డున పడి దీక్షలు చేయాల్సి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై కేసు వేసిన నాయకుడితో స్వయంగా మాట్లాడి కేసు ఉపసంహరించుకునేలా చూస్తానని, న్యాయ నిపుణుల ద్వారా సమస్య శాశ్వత పరిష్కారానికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ శ్రేణులు తప్పు చేస్తే సరిదిద్దాల్సిన బాధ్యత అధికార పార్టీ జిల్లా మంత్రిపై ఉందని, తక్షణమే జర్నలిస్టులను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థలాల అప్పగింతతో పాటు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని, సమస్య కొలిక్కి వచ్చేంత వరకు జర్నలిస్టుల పక్షాన ఉంటానని స్పష్టం చేశారు.ఈ దీక్షలకు పివి సేవా సమితి సైతం మద్దతు పలికింది. ఈ కార్యక్రమంలో పివి సేవా సమితి నేతలు బి. మనోజ్ కుమార్, తూము వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు అకినపల్లి శిరీషతో పాటు స్థానిక జర్నలిస్టులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జిల్లా పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఆకుల సతీష్ ఎన్నిక

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కూలగూడెం కు చెందిన ఆకుల సతీష్ (పీసీ 3108) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికల్లో 34 మంది ప్రతినిధుల నుంచి 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఏ. సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సీపీ గౌష్ ఆలం ప్రకటించారు. జమ్మికుంట ప్రాంతానికి చెందిన వ్యక్తి జిల్లా స్థాయి పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ఆకుల సతీష్ ఎన్నిక సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్, వైస్ చైర్మన్ జావేద్, సొసైటీ అధ్యక్షుడు పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో పోలీసు సిబ్బంది సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల రక్షణకు రాజీలేని పోరాటం

బిఆర్ఎస్ నాయకురాలు అకినపల్లి శిరీష

జమ్మికుంట/హుజురాబాద్,ప్రభాతవార్త:

గత బిఆర్ఎస్ ప్రభుత్వం హుజురాబాద్ జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని గుర్తించి కేటాయించిన నివేశన స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకునేందుకు కుట్ర పన్నుతోందని బిఆర్ఎస్ నాయకురాలు అకినపల్లి శిరీష తీవ్రస్థాయిలో మండిపడ్డారు.జర్నలిస్టుల స్థలాలపై కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి కోర్టులో వేసిన పిటిషన్‌ను నిరసిస్తూ స్థానిక పాత్రికేయులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె దీక్షా శిబిరాన్ని సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.అనంతరం శిరీష మాట్లాడుతూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులను నేడు రోడ్డున పడేయడం బాధాకరమన్నారు. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం కుటుంబాలను సైతం పక్కనబెట్టి బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని కొనియాడారు. స్వామిరెడ్డి వ్యవహారశైలితో పార్టీకి ఎలాంటి సంబంధం లేకపోతే కాంగ్రెస్ అధిష్ఠానం వెంటనే అధికారిక ప్రకటన విడుదల చేయాలని, అతనిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల న్యాయమైన హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే హుజూరాబాద్ గడ్డపై మరో ప్రజా ఉద్యమం తప్పదని ఆమె హెచ్చరించారు. డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ తరఫున జర్నలిస్టులకు స్థలాలు దక్కేంతవరకు అన్ని విధాలా అండగా ఉండి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వర్షాలు కురవాలని కప్పకాముడు

చిట్యాల రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :

చిట్యాల మండలం నేరడ గ్రామపంచాయతీ పరిధిలోని సూదిరెడ్డిగూడెంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ గ్రామస్థులు చిన్నారులతో కలిసి కప్పకాముడు ఆడుతూ సంప్రదాయ పాటలు పాడారు. వరుణ దేవుడిని ప్రార్థిస్తూ వర్షాలు కురిపించాలని వేడుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో ఈ సమయానికి సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నీటితో కళకళలాడేవని తెలిపారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలు పడుతున్న ఇబ్బందులను చూసి దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూదిరెడ్డి వసంత, మెండే కేతమ్మ, ఈశ్వరమ్మ, జాల పద్మ, మంజుల, పద్మ, చిరబోయిన జయమ్మ, శోభ, సువర్ణ, పర్వతమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ టౌన్ ఆగష్టు 23, ప్రభాత వార్త:



నల్లగొండ పట్టణాన్ని సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంతో పాటు, నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన జీవిత లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని నల్లగొండ క్లబ్‌లో రూ.2 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు గదులు, కాన్ఫరెన్స్ హాల్‌ను మంత్రి ప్రారంభించారు.నల్లగొండ క్లబ్‌లో మంచి వాతావరణం ఉందని, పట్టణ ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి అన్నారు. క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. నల్లగొండ పట్టణ ప్రజలకు 24 గంటల తాగునీరు అందించేందుకు రూ.125 కోట్లతో పనులు చేపట్టడం జరిగిందని, ఆరు నెలల్లో పనులు పూర్తిచేసి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పూర్తి చేయడం తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని , ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకుమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నిధులు సమకూర్చుకుని పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఆగస్టు 2028 నాటికి సొరంగ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గతంలో రూ.2 వేల కోట్లు ఉన్న ఎస్ ఎల్ బి సి అంచనా వ్యయం ప్రస్తుతం రూ.5 వేల కోట్లకు పెరిగిందని, సొరంగ పనుల్లో ఇప్పటికే చాలా పురోగతి సాధించామని తెలిపారు.ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి చెప్పారు.నల్లగొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, పట్టణంలో ట్రాఫిక్ ప్రమాదాలను తగ్గించడంతో పాటు, నల్లగొండను అందమైన నగరంగా తీర్చిదిద్దేందుకు రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, సుమారు రూ.1,400 కోట్ల విలువైన పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని చెప్పారు. రూ.300 కోట్లతో అండర్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డబల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. నేషనల్ ఫండ్ నుంచి రూ.15 కోట్లతో పట్టణంలోని రోడ్లను అభివృద్ధి చేసి పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.1,300 కోట్లతో హ్యామ్ రోడ్ల పనులు చేపడుతున్నామని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.2,500 కోట్లతో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. తాను ఎక్కడ ఉన్నా నల్లగొండకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు.నల్లగొండ క్లబ్ అభివృద్ధికి పక్కనే ఉన్న ఎకరం స్థలాన్ని కూడా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. కలెక్టర్‌తో మాట్లాడి క్లబ్‌కు భూమి ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని క్లబ్ మాదిరిగా నల్లగొండ క్లబ్‌ను కూడా మరింత అభివృద్ధి చేసేందుకు సహకరిస్తానని చెప్పారు.నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ పాఠశాల నిర్మాణానికి రూ.12 కోట్లు కేటాయించి అభివృద్ధి చేశానని మంత్రి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పాత టౌన్‌లో రూ.10 కోట్లతో త్వరలో లైబ్రరీ నిర్మించడంతో పాటు, విద్యార్థులకు కోచింగ్, ఫౌండేషన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.నల్లగొండ పట్టణం, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని ప్రాధాన్యతతో చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు గోలి అమరేందర్ రెడ్డి,పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో నిరంకుశ పాలన

ఇంచార్జ్ కమిషనర్ వైఖరిపై మాజీ కార్పొరేటర్ సుమలత రాజు ధ్వజం

ఉద్యోగులు, కార్మికులను వేధించడం సరికాదు

కార్యాలయ వేళలు దాటినా సమావేశాలేంటి?

అభివృద్ధిని గాలికొదిలేశారని ఆరోపవైఖరి మార్చుకోకుంటే ప్రజా ఉద్యమం

మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు



గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంచార్జ్ కమిషనర్ సమయపాలన లేకుండా వ్యవహరిస్తూ అధికారులు, ఉద్యోగులు, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆరోపించారు. ప్రజలకు అందాల్సిన సేవలు, అభివృద్ధి పనులను పట్టించుకోకుండా నిరంకుశ వైఖరితో పాలన సాగిస్తున్నారని విమర్శించారు.కార్యాలయ సమయం ముగిసిన తర్వాత కూడా సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ గంటల తరబడి కార్యాలయంలోనే ఉండేలా చేస్తున్నారని ఆరోపించారు. కింది స్థాయి ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని బెదిరింపులకు గురిచేయడం, షోకాజ్ నోటీసుల పేరుతో మానసిక ఒత్తిడి తేవడం సరికాదన్నారు.రామగుండం కార్పొరేషన్‌ను పారిశుద్ధ్య, మౌలిక వసతులు, అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన కార్యాలయంలో అభివృద్ధి పనులు మందగించాయని ఆరోపించారు. ప్రజాధనం ప్రజా సంక్షేమానికే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్పొరేషన్ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. అధికారుల ఒత్తిళ్లతో సిబ్బంది భయాందోళనలకు గురికాకుండా వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.ఇంచార్జ్ కమిషనర్ తన వైఖరిని మార్చుకోవాలని సుమలత రాజు సూచించారు. రామగుండంలో పనిచేయడం ఇష్టం లేకపోతే బదిలీ చేయించుకుని వెళ్లిపోవాలని అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వేధిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బాధితులు, కార్మిక సంఘాలను ఏకం చేసి నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు.

గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వల్ల యువతపై కలిగే తీవ్ర ప్రభావాలపై అవగాహన

-జూలపల్లి ఎస్సై బి.మల్లేష్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సిఎఎస్ఓ కార్యక్రమం నిర్వహణ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూలపల్లి గ్రామంలో ఆదివారం రోజున కార్యక్రమాన్ని జూలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు ఎస్ఐతో పాటు జూలపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.స్థానిక సర్పంచ్‌తో పాటు సుమారు 60 మంది గ్రామస్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోట్రాఫిక్,ఇతర నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 37 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో వ్యక్తిగతంగా మాట్లాడి ప్రజా భద్రత,యువత సంక్షేమం,నేరాల నివారణకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు.ప్రధానంగా చెడు అలవాట్లు,మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తులు,కుటుంబాలు,సమాజంపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వల్ల ముఖ్యంగా యువతపై కలిగే తీవ్ర ప్రభావాల గురించి వివరించారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని,దుర్వినియోగం వల్ల ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్112 సేవలను ఎలా వినియోగించుకోవాలో వివరించారు.రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం,రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు,నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.యువతతో వారి రోజు వారీ కార్యకలాపాలు,సమస్యలు,భవిష్యత్ కెరీర్ అవకాశాలపై మాట్లాడి, మాదకద్రవ్యాలు,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళలతో వారి భద్రత,రోజు వారీ సమస్యలు,ఇతర ఇబ్బందులపై మాట్లాడి,వారికి పోలీసుల సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామంలో శాంతి,క్రమశిక్షణను పాటిస్తూ అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ప్రజల చురుకైన భాగస్వామ్యం,సహకారంతో సిఎఎస్ఓ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.యువత,మహిళలతో నిర్వహించిన పరస్పర చర్చల ద్వారా వారి స్థానిక సమస్యలను తెలుసుకోవడంతో పాటు,పోలీసు–ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడం,సమాజ సహకారాన్ని పెంపొందించడం జరిగిందని జూలపల్లి ఎస్సై బి.మల్లేష్ తెలిపారు.

మిలాద్‌ఉన్‌నబీ వేడుకల్లో రక్తదాన శిబిరం

దాతలకు ప్రశంసా పత్రాలు అందజేత

ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి గార్డెన్స్‌లో మర్కజ్ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర మిలాద్‌ఉన్‌నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు రక్తదాతలను ప్రశంసించి, వారికి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన ఇటువంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్కజ్ మిలాద్ కమిటీ సభ్యులు, పట్టణ కౌన్సిలర్లు, మైనారిటీ మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, రక్తదాతలు సయ్యద్ మస్రత్, జకోటియా తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

ప్రజానాట్యమండలి శిక్షణ

కార్మిక వ్యతిరేక విధానాలపై కళారూపాలతో చైతన్యం

కరీంనగర్‌లో రెండు రోజుల శిక్షణ శిబిరం

హాజరైన సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి

మహాసభల్లో కళా ప్రదర్శనలకు సన్నద్ధం కావాలని పిలుపు



గోదావరిఖని, ప్రభాతవార్త:సెప్టెంబరు 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రజానాట్యమండలి కళాకారులను సన్నద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల జిల్లాల ప్రజానాట్యమండలి కళాకారులకు రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆదివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ప్రారంభించారు. తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.శిబిరానికి సీపీఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కళాకారులకు సూచించారు. కార్మికుల సమస్యలు, హక్కులు, పోరాటాలను ప్రతిబింబించే పాటలు రూపొందించి, వాటిని సాధన చేసి మహాసభల్లో ప్రదర్శించేలా సన్నద్ధం కావాలని ఆకాంక్షించారు.కళారూపాలు ప్రజలను చైతన్యపరిచే శక్తివంతమైన సాధనాలని ఆయన పేర్కొన్నారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పాటలు, ప్రదర్శనల రూపంలో ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి, ఇప్టా జాతీయ నాయకుడు కవ్వంపల్లి స్వామి మాట్లాడుతూ.. మహాసభల విజయానికి ప్రజానాట్యమండలి తరఫున ప్రత్యేకంగా ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే శిబిరంలో పాటలు పాడటం, కళా ప్రదర్శనలు నిర్వహించడం, వాటిని ప్రభావవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కళాకారులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల సీపీఐ కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, కన్నం లక్ష్మీనారాయణ, ఎజ్జు రాజయ్య, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి బేకుమల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :

పట్టణంలో ప్రారంభమైన ప్రధాన రహదారి అభివృద్ధి పనులను మండలకాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అనంతరం మసూద్ మాట్లాడుతూ గతప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన బచ్చన్నపేట రోడ్డు సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చూపుతోందన్నారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బచ్చన్నపేట అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచులఫోరం అధ్యక్షులు ఇజ్జగిరి రాములు, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, బాలకిషన్ గౌడ్, బసిరెడ్డిపల్లి సర్పంచ్ సిద్ధిబార్సమ్మ మల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, దేవరకొండ రమేష్, సద్ది నర్సిరెడ్డి, చిరంజీవి, గుర్రపు బాలరాజు, రాచెపల్లి రాజయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

చొప్పదండి, ప్రభాతవార్త:

శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాలు, వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు పోలోజు చరణాచార్యుల చే ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా స్వామి అమ్మవార్లకు విశేష అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ శుభ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి దివ్య కళ్యాణాన్ని తిలకించి తరించారు.కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పొన్నం రాజేశం మాట్లాడుతూ స్వామి వారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, లోకకళ్యాణార్థమే ఈ కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమం జయప్రదం కావడానికి సహకరించిన భక్తులకు ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో



ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి శ్రవణ్ కుమార్, గౌరవ సభ్యులు నాలుమాచు రామకృష్ణ, బొడిగె వెంకటేష్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి , కోశాధికారి అయిట్ల మల్లేశం ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, శాంతన్ రెడ్డి,చెట్టిపెల్లి దామోదర్, దండె సత్యానందం, బొడిగె అజయ్, ఎలిగేట రాములు, పోతు రాజు, రవి, మల్లేశం,భక్తులు,పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ వారికి అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కోడిమ్యాల కు చెందిన రేష్మ, షాబాన లకు 100 శాతం సబ్సిడీతో అంజూరైన 50వేల రూపాయల చెక్కులను అందజేశారు. మైనార్టీ ప్రజల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ నర్సింగారావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

పాలవరం బిఆర్ఎస్ నేత ఇంటి శంకుస్థాపనకు మాజీ ఎమ్మెల్యే

అనంతగిరి ఆగస్టు 23 ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాలవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపిటిసి మట్టపల్లి సంధ్య సైదులు నూతన గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన గృహం సకల సౌభాగ్యాలతో,సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హాజరు కావడంతో గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణుల్లో సందడి వాతావరణం మొదలైంది పెద్ద ఎత్తున హాజరై మల్లయ్య యాదవ్ కు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి,కిష్టాపురం గ్రామ సర్పంచ్ జ్ఞానేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్,కృష్ణ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ నాయకులు,మహిళా నాయకురాళ్లు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణం కు పుస్తె మట్టెలు పట్టు వస్రాలు

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని మణికంఠ ఆలయంలో వెంకటేశ్వర కళ్యాణం పురస్కరించుకొని పట్టణానికి చెందిన కట్ట శ్రీలత చిరంజీవి దంపతులు పుస్తె మట్టెలు, శెట్టిపల్లి కళావతి దామోదర్ దంపతులు పట్టువస్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొన్నం రాజేష్, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి, మాజీ చైర్మన్లు నలుమాచు రామకృష్ణ, బొడిగ వెంకటేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

బకాయిల విడుదలలో నిరక్ష్యం

నడిగూడెం, ఆగస్టు 23,ప్రభాతవార్త:

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలలో ప్రభుత్వము నిరక్ష్యం చేస్తుందని మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు అన్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా రియంబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 24, 25 తేదీలలో హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని దీక్ష చేపడుతున్నందున బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు బకాయిలు పేరుకుపోవడంతో ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

సాగర్ లో విదేశీ బౌద్ధ భిక్షువుల భిక్షాటన

హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త ఆగస్టు 23:

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో కొన్ని రోజులుగా విదేశీ బౌద్ధ భిక్షువులు కాలనీలలోని నివాసాల సముదాయంలో భిక్షాటన(పిండపాత కార్యక్రమం) చేస్తున్నారు. థాయిలాండ్, కాంబోడియా దేశాలలోని బౌద్ధ విహారాలకు చెందిన పదిమంది బౌద్ధ భిక్షువుల బృందం కొన్ని రోజులుగా బుద్ధవనంలో ఉంటున్నారు. బౌద్ధ భిక్షువులు బౌద్ధ విహారాలలో ఉంటూ భిక్షాటనకై బయటకు వెళ్తుంటారు. ప్రతి ఏటా వర్షా వాస రోజులలో భిక్షాటనకు వెళ్లకుండా విహారాలలోనే ఉంటారు. ఈ నేపథ్యంలో వర్షా వాస కార్యక్రమంలో భాగంగా మూడు నెలలపాటు బుద్ధ వనములో థాయిలాండ్, కంబోడియా దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులు బుద్ధవనం ఉన్నతాధికారుల నుండి అనుమతి తీసుకొని బుద్ధవనంలో ఉండనున్నారు. మూడు నెలల వర్ష వాస రోజులలో భాగంగా ఈ బృందం నాగార్జునసాగర్ లోని హిల్ కాలనీ, ఫైలాన్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి భిక్షను స్వీకరిస్తున్నారు. కొంతమంది బౌద్ధాభిమానులు ఈ బౌద్ధ బిక్షులను తమ నివాసాలకు భిక్షువులను పిలిపించుకొని బిక్ష దానం చేస్తున్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో కూడా హాలియా, పెద్దఊర తదితర ప్రాంతాలలో లోని బౌద్ధాభిమానులు కూడా ఈ భిక్షువులను తమ ఇండ్లలకు ఆహ్వానం పలికి బిక్ష దానం చేయడానికి మక్కువ చూపిస్తున్నారు. ఆదివారము నాడు హిల్ కాలనీలోని పలు నివాసాలకు వెళ్లి ఈ బౌద్ధ బిక్షులు భిక్షను స్వీకరించారు. వీరితోపాటు బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర మరియు సిబ్బంది ఉన్నారు.

చొప్పదండి వార్త

కొండగట్టు అంజన్న దర్శించుకున్న జిల్లా జడ్జిలు

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం జగిత్యాల జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి రత్న ప్రభావతి తో పాటు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి లావణ్య లు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులతో పాటు ఔట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, దేవస్థానం అధికారి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

దత్తాత్రేయ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలు అందజేత

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో ఆదివారం కొత్తపెల్లి విజయలక్ష్మీ లక్ష్మణ్ బాబు, సాయిరాం నిహారిక ల కుమార్తె వీక్ష పుట్టినరోజు సందర్భంగా వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో దత్తాత్రేయ స్వామి, సుబ్రమణ్య స్వామి ల విగ్రహాలను ఆలయ కమిటీ కి అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు వెంకటేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి కృప కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని కమిటీ తెలిపింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొన్నం రాజేష్, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి శ్రవణ్ కుమార్, అర్చకులు పాలోజు చరణాచార్యులు, ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి, మరిమడ్ల రాజు, మాజీ చైర్మన్లు నలుమాచు రామకృష్ణ,బొడిగ వెంకటేష్,చేపూరి సత్యనారాయణ, ఐట్ల మల్లేశం,దూస రాము,చీకట్ల లచ్చయ్య,రవి,రిషి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో ఆదివారం భక్తులకు ఘనంగా అన్న ప్రసాద వితరణ జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పొన్నం రాజేష్, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి, మాజీ చైర్మన్ లు నలమాచు రామకృష్ణ, బొడిగ వెంకటేష్, ఐట్ల మల్లేశం, మరిమడ్ల రాజిరెడ్డి, దామోదర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

గొర్రెపిల్లలకు ఉన్న విలువ నారాయణపూర్ గ్రామ ప్రజలపై లేదా?

అక్కెనపెల్లి కరుణాకర్ మాజీ సర్పంచుల జేఏసి రాష్ట్రఅధ్యక్షులు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎన్నికల ముందు,అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటిస్తానని మీరిచ్చినహామీ మేరకు నారాయణపూర్ గ్రామ ప్రజలు వారి యొక్క సమస్యను మీదృష్టికి పలుమార్లు తీసుకొచ్చిన మీరు స్పందించక పోవడంతో చేసేదేం లేక మిగిలిన నిరాహార దీక్షలు చేశారు.అయినా మీ నుండి ఎలాంటి స్పందన లేదు ఎవరికి వారి యొక్క సమస్య బయట ప్రపంచానికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని గంగా ధర చౌరస్తా వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపడితే పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని వారిపై లాటిఛార్జ్ చేసి అరెస్టులు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేసినారు,ఈ కార్యక్రమంలో మహిళ కాలువిరగడం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందుకు వచ్చి ఏడ్చి ప్రజలను నమ్మించి గెలవకపోతే చనిపోతా అని బ్లాక్మెయిల్ చేసి చొప్పదండి నియోజకవర్గం ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత మా ప్రజలు నిన్ను నమ్మి నీ మాయమాటలు నమ్మి నిన్ను అసెంబ్లీకి పంపిస్తే అసెంబ్లీలో కూర్చున్న మీరు మా చొప్పదండి ప్రజలను జైలుకు పంపియడం



అక్రమ కేసులు పెట్టడం భయభ్రాంతులకు గురి చేయడం చేస్తా ఉన్నారు. చొప్పదండిలో మీ తీరును చూస్తే ప్రజా స్వామ్యమే సిగ్గుపడే విధంగా ఉంది. మీరు స్థానికేతరులు కాబట్టి చొప్పదండి నియోజకవర్గ ప్రజల పైన, చొప్పదండి గడ్డ పైన,చొప్పదండి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా రాక్షస పాలన కొనసాగిస్తూ ఉన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్,మాజీ ఎంపిటిసి లింగయ్య సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కన్నం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో భార్య భర్తల మృతి.
- హల్దీ వేడుకకు వెళ్తుండగా విషాదం.
- ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురికి ప్రమాదం.
- కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు.
- వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఇద్దరికి చికిత్స..క్షతగాత్రుల్లో చిన్నారి.

రుద్రంగి,ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రుద్రంగి మండల కేంద్రంలోని ఒక కుటుంబం కారులో చందుర్తిలో నిర్వహించే హల్దీ వేడుకకు వెళ్తుండగా లింగంపేట శివారులో గల పెద్దమ్మ ఆలయ మూల మలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి



దూసుకెళ్ళిన సంఘటనలో మహిళ మృతి చెందగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబ సభ్యులు కారులో చందూర్తిలో జరిగే వివాహ వేడుకలకు వేళ్తుండగా లింగంపేట గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపంలోని మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో చిన్నారితో సహా ఐదుగురికి తీవ్ర గాయలవ్వడంతో 108 అంబులెన్సు సహాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో భార్య సమీన (40),భర్త షాదుల్లా (45) చికిత్స పొందుతూ మృతి చెందగా చిన్నారి తో సహా నలుగురు చికిత్స పొందుతున్నారు. ప్రమాద సంఘటన స్థలానికి చేరుకున్న చందూర్తి ఎస్ఐ రమేష్ విచారణ జరుపుతున్నారు. ప్రమాదంలో భర్య భర్తలు మృతి చెందడంతో రుద్రంగిలో విచాదఛాయలు అలుముకున్నాయి.వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుల కుంటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరమార్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతక్రియల్లో పాల్గొన్నారు.

స్వేరోస్ జ్ఞాన సమ్మేళనంను విజయవంతం చేయండి

- చలో గంగాధర బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ చేసిన కొంకటిశేఖర్
- రామంచలక్ష్మిరాజాం స్వేరో

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:

చొప్పదండి అసెంబ్లీ కేంద్రములోని బోయినపల్లి మండలంలో ఆగస్టు 30వ తేదీన గంగధార మండల కేంద్రాంలో జరగబోయే స్వేరో జ్ఞాన సమ్మేళనం పోస్టర్ ని కొంకటి శేఖర్ రామంచ లక్షి ్మరాజాం స్వేరో కలిసి మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తును తమ చేతుల్లోనే కలిగి ఉందని,కేవలం చదువుకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంపొందించు కుంటూ సంపూర్ణ ఐక్యతతో ముందుకు సాగాలని .సమాజాన్ని సరైన మార్గంలో నడిపించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని అతను అభిప్రాయపడ్డారు.దేశంలో లేదా సమాజంలో మార్పు రావాలంటే ప్రధానంగా అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం అనే మూడు రంగాలు బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ మూడింటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, చైతన్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు.ఈ నెల 30న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల కేంద్రంలో ఈ మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జ్ఞాన సమ్మేళన సభలో స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా



పాల్గొంటారని అతను వెల్లడించారు. ఈ బహిరంగ సభకు విద్యార్థులు, యువజన సంఘాలు, శ్రేయోభిలాసులు,ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. సీనియర్ స్వేరో నాయకులూ రామంచ లక్ష్మిరాజాం స్వేరో .దేశాయిపల్లి సర్పంచి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి .స్వేరో నాయాకులు బొడ్డు తిరుపతి .కన్నం అనిల్ .అక్కనపల్లి శేఖర్ .కన్నం సాగర్ .అక్కనపల్లి పరశురామ్ .కొంకటి దిలీప్ .బత్తిని హరీష్ గౌడ్ .కొంకటి ప్రవీణ్ స్వేరో .బత్తిని అనిల్ గౌడ్ .మాడిశెట్టి గంగారాం .మల్లారపు చందు .కుర్మా శ్రీనివాస్ .కన్నం సంజీవ్ .అర్జున్ .పెగ్గిర్ల శేఖర్ స్వేరో .పెగ్గర్ల తిరుపతి స్వేరో .రాజశేఖర్ రెడ్డి .బాబు స్వేరో .రంజిత్ స్వేరో .ప్రవీణ్ .అంజి రెడ్డి .నాయకులూ పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయిన్‌పల్లి,ప్రభాత వార్త :

బోయిన్‌పల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అతికం చంద్రయ్య కుమారుడు అతికం సురేష్,అఖిల వివాహం ఓద్యారం లో ని ఓ ఫంక్షన్‌హాల్ లో జరగగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయనవెంట



పలువురు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

నిరుపేద యువతీ పెళ్లికి పుస్తె మట్టేల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన సంఘవి అనే నిరుపేద యువతి పెళ్లికి చందుర్తి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తె మట్టేలను అందజేశారు. సంఘవి తల్లిదండ్రులు మృతి చెందగా నిరుపేద పెళ్లికి చేయూతన ఇవ్వాలనే ఉద్దేశంతో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తె మట్టేలను అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో పుస్తె మట్టేలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి సభ్యులు రాజూరి రవీందర్, మెంగని రాజేశం, మర్రి శ్రీనివాస్, చిలుక భూమేష్, సిరికొండ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారి బురదమయం - విద్యార్థుల అవస్థలు

కోనరావుపేట,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారి చినుకు పడితే చాలు బురదమయంగామారుతోంది.విద్యార్థులు నిత్యం అదే బురద రోడ్డు గుండా పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. వర్షం పడితే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నుంచి పాఠశాల వరకు కొద్ది దూరమే ఉంటుంది ఈ కొద్ది దూరంలో సిసి రోడ్డు వేయించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వెంటనే మరమ్మత్తు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

రేపటి హమాలి కార్మికుల ధర్నాను విజయవంతం చేయండి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్‌పల్లి మండలం నీలోజీపల్లి గ్రామంలో సి పి ఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద తలపెట్టిన హమాలి కార్మికుల ధర్నాను పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు యూనియన్ హ మాలి కార్మిక సోదరులందరికీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకుడు గురిజాల శ్రీధర్, నీలోజుపల్లి హ మాలి కార్మికులు, సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, ఆవుల మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

విశ్వ హిందూ పరిషత్ బలోపేతానికి అందరు కృషి చేయాలి

మంథని ప్రభాతవార్త :



విశ్వ హిందూ పరిషత్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు తీర్మానించారు. ఆదివారం మంథని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కళ్యాణమండపం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కరినగర్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ అధ్యక్షత వహించారు.ఈసమావేశంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, హిందూ ధర్మ పరిరక్షణ మరియు సామాజిక సేవా కార్యక్రమాలపై కార్యవర్గ సభ్యులతో చర్చించారు.జిల్లాలోని అన్ని మండలాలు, ప్రఖండాలు మరియు గ్రామ స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజల్లో ధార్మిక, సామాజిక చైతన్యం పెంపొందించే విధంగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం.సహకార్యదర్శి.అడిగొప్పుల రాజు జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ గుప్తా,మంథని ప్రకండ అధ్యక్షులు రావుల సతీష్ .ఉపాధ్యక్షులు బోట్ల ఆంజనేయులు మాదాడి నరేందర్ రెడ్డి. సత్సంగ్ ప్రముఖ్ కొమురవెల్లి హరిష్ గుప్తా సహా కార్యదర్శి.లు గుండా శ్రీనివాస్.కజ్జం శ్యామ్ మందిరమ్ప్రముక.రాజమోళి గౌడ్. గోరక్ష ప్రముఖ్.నూక శ్రీనివాస్ ప్రచార ప్రముక తూర్పటి రాము.సభ్యులు గాజుల సురేష్ మండల శివ బండారి ప్రసాద్ కొమురవెల్లి తిరుపతి సిల్వేరి రవీందర్ నిమ్మతి శ్రీనివాస్ వడ్లకొండ శ్రావణ్ మాచిడి శ్రీధర్ మాతృశక్తి మంథని సంయోజక రావి కంటి రేణుకా సహసంయోజక.కొత్త పుష్పలత.తోట సునీత రాచర్ల తిరుమల, కుక్కడపు రాధా, దుర్గావాహిని జిల్లా సంయోజక తిరుమల మరియు భజరంగదల్ అన్ని ప్రకండ.కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం

జయంతి ఉత్సవాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త:

శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ ఈవో కాంతారెడ్డి ఆలయ మర్యాదలతో సునీల్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆయనకు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్,



ఆలయ ఈవో కాంతారెడ్డి, చందుపట్ల సునీల్ రెడ్డిని శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, నాయకులు మట్ట శంకర్, జంగంపల్లి అజయ్, బర్ల సది, మల్లారపు అరుణ్ కుమార్, పెద్దపల్లి శ్యామ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బ్లాస్టింగ్‌తో భయాందోళనలో రాజాపూర్ భూనిర్వాసితులు

బాధితులకు న్యాయం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని నిర్వాసితులు డిమాండ్

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం ఆర్‌జీ3 పరిధిలోని ఓసీపీ2 ప్రధాన భూనిర్వాసితులైన రామగిరి మండలం రాజాపూర్ గ్రామ ప్రజలు సింగరేణి బ్లాస్టింగ్ కారణంగా రోజు రోజుకీ ప్రాణభయంతో జీవిస్తున్నారు. రాజాపూర్ గ్రామానికి కేవలం 50 మీటర్ల దూరంలోనే సింగరేణి క్వారీ ఉండటంతో ప్రతిరోజూ జరిగే భారీ బ్లాస్టింగ్ ప్రకంపనలు గ్రామంలోని ఇళ్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇళ్లకు సమీపంలోనే బ్లాస్టింగ్ జరగడంతో ప్రకంపనలు ఇళ్ల పగుళ్లు తీవ్రంగా వస్తున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడటమే కాకుండా, ఇప్పటికే కొన్ని గోడలు కూలిపోయాయి. ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్రాంతంలో భూమి కుంగిపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది.అంతేకాకుండా, రెవెన్యూ



అధికారులు ఆర్‌పీఎన్3 కేటాయించిన సిద్ధం కుమార్‌కు సంబంధించిన ఇంటి గోడ బ్లాస్టింగ్ ప్రభావంతో కూలిపోయిని, ఇంటి లోపలి భాగంలో కూడా భూమి కుంగిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమిలో సుమారు 5 మీటర్ల లోతు వరకు ఇనుప రాడ్డు దిగిపోతున్న పరిస్థితి ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక రాజాపూర్ గ్రామ ప్రజలు భయాందోళనల మధ్య జీవిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సింగరేణి బ్లాస్టింగ్ వల్ల రాజాపూర్ గ్రామ ప్రజలకు ఏర్పడుతున్న ప్రాణహానిని నివారించి, బాధితులకు న్యాయం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కరీంనగర్ లో సెంట్రింగ్ కార్మికుడి
అనుమానాస్పద మృతి

-ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త



అనారోగ్య సమస్యలు, శరీరముపై ఉన్న గాయాలతో చికిత్స పొందుతూ ఓ సెంట్రింగ్ కార్మికుడు కూన ఆంజనేయులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ ద్వారా దర్యాప్తు ప్రారంభించినట్లు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ రూరల్ పరిధికి చెందిన కూన ఆంజనేయులు (39) సంవత్సరాల సెంట్రింగ్ కార్మికుడికి భార్యశైలజ,ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, మద్యానికి బానిసైన అతడు పనులకు వెళ్లడం మానేశాడు. అనారోగ్యం తీవ్రమై వింతగా మాట్లాడుతుండటంతో ఈ నెల 19న కుటుంబ సభ్యులు అతడిని కొండగట్టుకు తీసుకెళ్లారు.అక్కడి నుంచి తిరిగి వచ్చాక రాత్రి వేళ ఫిట్స్ రావడంతో వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు సూర్య నర్సింగ్ హోమ్‌కు మార్చగా, ఆదివారం (ఆగస్టు 23) ఉదయం 6:59 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతిపై కుటుంబ సభ్యుల అనుమానాలు:మృతుడి శరీరంపై పలు గాయాలు ఉండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ గాయాలు ప్రమాదవ శాత్తు అయ్యాయా, ఎవరైనా కొట్టారా లేక అనారోగ్యం వల్ల ఏర్పడ్డాయా అనేది తేల్చాలని పోలీసులను కోరారు.పోలీస్ లకు సమాచారం ఇచ్చిన వెంటనే ఎస్ఐ ఏ. లక్ష్మారెడ్డి ఆసుపత్రికి చేరుకుని బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించారు. అనంతరం ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోస్టుమార్టం నివేదిక, వైద్య ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను సేకరించి దర్యాప్తు ముమ్మరం చేశామని, మృతికి గల పూర్తి కారణాలను త్వరలోనే వెల్లడిస్తామని సీఐ నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.



సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు, బియ్యం అందజేత

రామగిరి ప్రభాతవార్త



కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల దాసరిపల్లెకు చెందిన దాసరి నర్సింగం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సింగం మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారికి 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. నిరుపేదలకు, బాధిత కుటుంబాలకు కష్ట కాలంలో అండగా ఉండటమే సుందరం ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, మాజీ వార్డ్ మెంబెర్ దాసరి రాంచందర్, బోగే రమేష్, ఫౌండేషన్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమిష్టి పోరాట ఫలితమే రోడ్డుపనులు

బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలో రెండుకిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం కావడం బచ్చన్నపేట ప్రజల సమిష్టి కృషికిదక్కిన విజయమని ఫైట్‌ఫర్ బచ్చన్నపేట సభ్యులు తెలిపారు. రోడ్డుకోసం వ్యాపారులు, పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలుకలిసి చేసిన పోరాటం ఫలితంగానే నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. బచ్చన్నపేట అభివృద్ధికోసం ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ముందుకురావాలని, ఇదేస్ఫూర్తితో పట్టణంలోని ఇతర సమస్యల పరిష్కారానికి కూడా సమిష్టిగా పోరాడాలని వారు కోరారు. ఈ విజయం ఒక్కరి కృషికాదని, ఫైట్‌ఫర్ బచ్చన్నపేట సభ్యులు, వ్యాపారులు, అన్నిపార్టీల నాయకులు, బచ్చన్నపేట ప్రజల సమిష్టి పోరాట ఫలితమేనని తెలిపారు.

శిథిలావస్థలో ఆర్ అండ్ బి భవనం

– సర్పంచ్ అల్వాల నర్సింగరావు

బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :

నాలుగు జిల్లాల కూడలిగా ప్రత్యేకగుర్తింపు ఉన్న బచ్చన్నపేట చౌరస్తాలోని పురాతన ఆర్‌అండ్‌బీ విశ్రాంతిభవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. సరైన సంరక్షణలేక భవనం దెబ్బతినడంతోపాటు పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొంది. దుర్వాసనతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు బచ్చన్నపేటకు వచ్చినప్పుడు ఈ భవనంలోనే బసచేసేవారు. చుట్టుపక్కల గ్రామాలప్రజలు సైతం ఇక్కడికి చేరుకుని తమసమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేవారు. దీంతో ఈ భవనం ప్రజలకు, పాలనకుమధ్య వారధిగా నిలిచింది. ప్రస్తుతం రాత్రివేళల్లో భవనం పరిసరాలు నిర్మానుష్యంగా మారడంతో అసాంఘిక కార్యకలాపాలకు, తాగుబోతులకు అడ్డాగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

– పూర్వవైభవం తీసుకొస్తాం..:

భవనం దుస్థితిని తొలగించి బచ్చన్నపేట చౌరస్తాకు పూర్వవైభవం తీసుకొస్తామని సర్పంచ్ అల్వాల నర్సింగరావు తెలిపారు. అన్ని ఆధునిక వసతులతో భవనాన్ని త్వరలో పునఃనిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రులు, అధికారులు వచ్చినప్పుడు ప్రజాదర్బార్‌లు నిర్వహించుకునేలా మౌళికసదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. దీంతో గ్రామీణప్రాంతాల ప్రజలు తమసమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సౌకర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

గ్రామీణ అభివృద్ధికి పరిశ్రమలు దోహదం

-అనంతాద్రి రైస్‌మిల్ ప్రారంభం

మరిపెడ,ఆగస్టు23,ప్రభాతవార్త:

మరిపెడ మండలం ధర్మారం గ్రామంలో ఎడమకంటి రవి నూతనంగా ఏర్పాటు చేసిన అనంతాద్రి రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రైస్ మిల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు రైస్ మిల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతనంగా ప్రారంభమైన పరిశ్రమ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం రైస్ మిల్ నిర్వాహకులతో పాటు స్థానికులతో వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు, రైస్‌మిల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

మరిపెడ,ఆగస్టు23,ప్రభాతవార్త:

కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన సీపీఎస్ రద్దు-ఓపీఎస్ అమలు మహాసభకు మరిపెడ మండలానికి చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ మరిపెడ మండల శాఖ నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ వల్ల ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత లేకుండా పోతుందని, పదవీ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు-ఓపీఎస్ అమలు నినాదాలతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ ఐక్యతను చాటారు.పాత పెన్షన్ విధానం అమలయ్యే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

వైద్య సాయానికి ఎల్‌ఓసీ ద్వారా ఎమ్మెల్యే సాయం

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు23:

బయ్యారం మండలం నామలపాడు గ్రామానికి చెందిన ధనసరి నాగులు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు అధికమై కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న కొత్తపేట గంధంపల్లి సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే రూ.2 లక్షల 50 వేల చెక్కును మంజూరు చేశారు.ఆ ఎల్ఓసి చెక్కును కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ధనసరి నాగులు కుమారుడు శేఖర్‌కు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు అండగా నిలబడి చికిత్స పొందుతున్న ధనసరి నాగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుజాత వెంకన్న,ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నేటి నుంచి డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభం

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు23:

బయ్యారం మండలంలో నేటి నుంచి డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ ప్రారంభం కానుందని మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు.ఈ వానాకాలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఎంపిక చేసిన సర్వే నంబర్లలో క్షేత్రస్థాయిలో నమోదు చేయనున్నామన్నారు.వాలంటీర్ల ద్వారా ఎంపిక చేసిన సర్వే నంబర్లలో సాగు చేసిన ప్రతి పంటకు సంబంధించిన సాగు విస్తీర్ణం,పంట వివరాలను డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేస్తారు.ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తారన్నారు.డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా నమోదు చేసిన పంటల సాగు వివరాలను భవిష్యత్తులో ధాన్యం సేకరణ ప్రక్రియతో అనుసంధానం చేయనున్నందున,రైతులు తమ పంటల వివరాలు సక్రమంగా నమోదు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.వాలంటీర్లు గ్రామానికి వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి,తాము సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి.డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించే వాలంటీర్లకు రైతులు పూర్తి సహకారం అందించాలి.

ప్రకృతి ఆరాధన ఐక్యతే బంజారాల ప్రత్యేకత

- లంబాడీ హక్కులపోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అనిత వాంకుడోతు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్‌పండుగ నిమజ్జన కార్యక్రమం జనగామ పట్టణంలో భక్తి, భావోద్వేగం, ఐక్యతలనడుమ ఆదివారం ఘనంగా జరిగింది. లంబాడీ హక్కుల పోరాటసమితి రాష్ట్రకార్యదర్శి అనితా వాంకుడోతు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్, మెరామ యాడి ఆశీస్సులతో తొమ్మిదిరోజుల పాటు తీజ్‌ను భక్తిశ్రద్ధలతో పూజించారు. బంజారా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు, ప్రత్యేక ఆభరణాలతో ముస్తాబై తొమ్మిది రోజులపాటు ఆటపాటలు, భక్తిగీతాలు, సంప్రదాయ నృత్యాలతో ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనితా వాంకుడోతు మాట్లాడుతూ, తీజ్‌పండుగ బంజారాలకు ఒకపండుగ మాత్రమే కాదు మన అస్తిత్వానికి ప్రతీక, మన సంస్కృతికి ఊపిరి, మన ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం" అన్నారు. ప్రకృతిని తల్లిగాభావించి పూజించడం, పూర్వీకుల సంప్రదాయాలను గౌరవించడం బంజారా జీవనవిధానంలో అంతర్భాగమని పేర్కొన్నారు. కాలం మారినా.. తరాలు మారినా.. మన సంస్కృతి మారకూడదు. మన సంప్రదాయాల జాడలు చెరిగిపోకూడదు. మన పిల్లల గుండెల్లో సేవాలాల్ మహారాజ్ బోధనలు, మెరామ యాడిపట్ల భక్తి, బంజారా సంస్కృతిపై గర్వం చిరస్థాయిగా నిలవాలి" అని ఆమె పిలుపునిచ్చారు.తొమ్మిదిరోజుల భక్తి, ఆటపాటల అనంతరం తీజ్ నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంట వద్ద సుమారు 500మంది బంజారా, గిరిజనులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు, యువతులు చేసిన సామూహిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.డిజేల మోత, సంప్రదాయ గీతాలు, నృత్యాలతో బతుకమ్మ కుంట పరిసరాలు బంజారా సంస్కృతి వైభవాన్ని చాటాయి. తొమ్మిది రోజుల భక్తివేల భావోద్వేగాలు ఒక్కటైన హృదయాలు అన్నట్లుగా సాగిన తీజ్‌ఉత్సవాల చివరిఘట్టం ప్రతిఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది.తీజ్‌ను నిమజ్జనం చేస్తున్న సమయంలో భక్తుల కళ్లలో ఆనందం, హృదయాల్లో భక్తి, మనసుల్లో తమ సంస్కృతిపై గర్వం వెల్లివిరిసింది. మన సంస్కృతిని కాపాడుకుందాం.. మన అస్తిత్వాన్ని నిలబెట్టుకుందాం.. ఐక్యంగా ముందుకు సాగుదాం" అనే సందేశంతో తీజ్‌ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.కార్యక్రమంలో బాలునాయక్, భిక్కునాయక్, లాల్యానాయక్, దేవి, విజయ, మంజుల, రాధ, లలిత తదితరులు పాల్గొన్నారు.

పెంబర్తి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా గోదాల వంశీధర్‌రెడ్డి

జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :

జనగామ మండలం పెంబర్తి గ్రామకాంగ్రెస్‌పార్టీ నూతన అధ్యక్షులుగా గోదాల వంశీధర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్‌గౌడ్, సేవాదళ్ రాష్ట్రకార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగరావు, యూత్ ప్రెసిడెంట్ ప్రకాష్, ఏళ్ల సంతోష్‌రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలంకొండల్ రెడ్డి, జనగామ మండలకాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంకటి యాదగిరి సమక్షంలో పెంబర్తి గ్రామ కాంగ్రెస్‌పార్టీ గ్రామ నూతనశాఖను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గ్రామ కాంగ్రెస్‌పార్టీ నూతన అధ్యక్షులుగా గోదల వంశీధర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు గోదాల వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీనాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్‌పార్టీని మరింతబలోపేతం చేసేందుకు ప్రతికార్యకర్తను కలుపుకొని పనిచేస్తానని, పార్టీ అధిష్ఠానం సూచనలు, నాయకుల సహకారంతో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వంశీధర్ రెడ్డి ఎన్నికతో పెంబర్తి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండలనాయకులతోపాటు కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

తరిగొప్పుల, ఆగస్టు 23 ప్రభాతవార్త :

జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలమేరకు తరిగొప్పుల మండలకేంద్రంలోని పోతారంగ్రామంలో నూతన కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ కమిటీ ఎన్నిక మండలఅధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్లు, సర్పంచ్ సుంకు అంజయ్య అధ్యక్షతన నిర్వహించగా, గ్రామశాఖ నూతన అధ్యక్షుడిగా పాకాల అంజయ్య, ఉపాధ్యక్షులుగా గట్టుపల్లి ఉప్పస్వామి, తల్లపల్లి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



వైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణ,మండల వైశ్య సంఘాల ఎన్నికలు ఆదివారం నిర్వహించగా, పట్టణ అధ్యక్షుడిగా పిన్న శ్రీనివాస్, మండల అధ్యక్షుడిగా సాయిని శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల కన్వీనర్ గా సాయిని సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి ఎన్నికల్లో ఎన్నికల అధికారులుగా అక్కనపెల్లి శ్రీనివాస్,రంగ శ్రీనివాస్, సాధు శ్రీకాంత్,దొంతుల శ్రీధర్ లు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన ఇరువురు అధ్యక్షులను వైశ్య సంఘం నాయకులు అభినందించి, సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు జక్కు రవీందర్, మురికి శ్రీనివాస్, కూరగాయల సంతోష్, రంగ శంకరయ్య, చౌదరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పద్య పఠన పోటీలు

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా భాషోపాధ్యాయులు మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషకు ఆయువుపట్టు పద్యం. తెలుగు భాషా సొగసుకు శిఖరాగ్రమైన ప్రక్రియ పద్య సాహిత్యం. విద్యార్థులకు పద్యంపై మక్కువ పెంచడానికి,పద్యం విశిష్టతను, రసానుభూతిని తెలియజేయుటకై తెలుగు భాషా ఫోరం జగిత్యాల వారు పద్యపఠన పోటీలు నిర్వహించనున్నారు. 6,7 తరగతులు జూనియర్స్, 8,9,10 తరగతులు సీనియర్స్ విభాగాలలో సెప్టెంబర్ 2వ తేది మండల స్థాయి, సెప్టెంబర్ 8వ తేది జిల్లా స్థాయిలో నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలుగు భాషా ఫోరం అధ్యక్షులు, కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

నృసింహాలయాన్ని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శరత్ ఆదివారం సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు దేవస్థానం అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం అందించారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదం, చిత్రపటాన్ని అందజేసి, న్యాయమూర్తి దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జడ్జి రత్న పద్మావతి,సిఐ రాంనర్సిం హారెడ్డి,ఎస్సైలు సధాకర్,రవీందర్,ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొ న్నారు.

23 గ్రామాలకు ఒకే పశువైద్యశాల

- రైతులకు తప్పని తిప్పలు
- సిబ్బంది లేక మూగ జీవాలకు సమయంలో అందని వైద్య సేవలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలో పశుసంపద గణనీయంగా ఉన్నప్పటికీ వాటికి సరిపడా పశువైద్యశాలలు, ఉపకేంద్రాలు, సిబ్బంది లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని 23 గ్రామాలకు ప్రస్తుతం మండల కేంద్రంలో ఒకే పశువైద్యశాల ఉండగా, అందులో ఒకే పశువైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. పశువైద్య సహాయకుడు, అటెండర్ లేకపోవడంతో సేవల నిర్వహణలో ఇబ్బందులు నెలకొన్నాయి. పశువైద్య సహాయకుడు కూడా ఇతర ప్రాంతం నుంచి డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహిస్తున్న పరిస్థితి నెలకొంది.34 వేలకుపైగా పశువులు.. వేలాది కోళ్లుమండలంలో ఆవులు 2,605, గేదెలు 3,439 కలిపి 6,044 ఉండగా, గొర్రెలు 21,264, మేకలు 7,006 కలిపి 28,270 ఉన్నాయి. పందులు 9 ఉండగా మొత్తం పశువుల సంఖ్య 34,323గా ఉంది. వీటికి తోడు మండలంలోని పలు కోళ్ల పెంపక కేంద్రాల్లో 15 వేల నుంచి 25 వేల వరకు కోళ్లను పెంచుతున్నారు. ఇంతటి భారీ స్థాయిలో పశుసంపద, కోళ్ల పెంపకం జరుగుతున్న మండలంలో పశువైద్య సేవలు మాత్రం ఒకే ఆసుపత్రికే పరిమితం కావడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పశువులకు అనారోగ్యం, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు దూర గ్రామాల నుంచి మండల కేంద్రానికి పశువులను తీసుకురావాల్సి రావడంతో సిబ్బంది లేక సరైన సమయంలో వైద్య సేవలు అందక మూగ జీవాల ప్రాణాలు పోతున్నాయని వాపోయారు. ముఖ్యంగా గొర్రెలు, మేకలు, పాడి పశువుల పెంపకంపై ఆధారపడే చిన్న, సన్నకారు రైతులకు సకాలంలో వైద్యం అందకపోతే తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

-అదనపు ఆసుపత్రి రెండు ఉపకేంద్రాలు ఏర్పాటు చేయాలి

మండలంలోని 23 గ్రామాలు, పశుసంపద, కోళ్ల పెంపక కేంద్రాల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మరో గ్రామంలో పూర్తి స్థాయి పశువైద్యశాలను ఏర్పాటు చేసి, అక్కడ శాశ్వత పశువైద్యుడిని నియమించాలని రైతులు కోరుతున్నారు. అలాగే మరో రెండు పశు ఆరోగ్య ఉపకేంద్రాలను ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన పశువైద్య సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

-కావలసిన సిబ్బంది భర్తీ చేయాలి

ప్రస్తుతం మండల కేంద్రంలోని పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న పశువైద్య సహాయకుడు, అటెండర్ తదితర పోస్టులను భర్తీ చేయడంతో పాటు, డిప్యూటేషన్‌పై కాకుండా శాశ్వత ప్రాతిపదికన అవసరమైన సిబ్బందిని నియమించాలని రైతులు కోరుతున్నారు.

-పక్క మండలాల్లో ఉపకేంద్రాలు

పెగడపల్లిలో ఎందుకు లేవు?పక్క మండలాల్లో పశు ఆరోగ్య ఉపకేంద్రాలు అందుబాటులో ఉండగా, పెగడపల్లి మండలంలోని 23 గ్రామాలకు మాత్రం ఒకే పశువైద్యశాల ఉండటంపై రైతులు ప్రశ్నిస్తున్నారు. పశుసంపదపై ఆధారపడి జీవిస్తున్న రైతుల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఇకనైనా పట్టించుకోవాలని కోరుతున్నారు.23 గ్రామాలు.. 34,323 పశువులు.. వేలాది కోళ్లు.. సేవలు మాత్రం ఒకే పశువైద్యశాలతో ఎలా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. పశువుల ఆరోగ్య సంరక్షణతో పాటు రైతుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి మరో పశువైద్యశాల, రెండు పశు ఆరోగ్య ఉపకేంద్రాలు, అవసరమైన వైద్యులు, పశువైద్య సహాయకులు, అటెండర్లను నియమించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన ఫీట్

- ఎనిమిది ఆస్పత్రులు కాదన్న కేసు..
- జమ్మికుంటలో డాక్టర్ మహిపాల్ అద్భుతం..!

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణ కేంద్రం లోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటు కున్నారు. దాదాపు ఎని మిది ప్రముఖ ఆసుపత్రులు నిరా కరించిన అ త్యంత సంక్లిష్ట మైన, అరుదైన 'హైడాటిడ్ సిస్ట్' శస్త్ర చికిత్సను ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ మహి పాల్ విజయ వంతంగా నిర్వ హించి 70 ఏళ్ల వృద్ధుడికి ప్రాణదానం చేశారు. గ్రామీణ ప్రాంతంలోనే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందు బాటులోకి తెచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగిని కాపాడటంతో సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే... సిరిసేడు గ్రామానికి చెందిన 70 ఏళ్ల రైతు సుమారు 16 సంవత్సరాల క్రితం హనుమకొండలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో కాలేయంలోని హైడాటిడ్ సిస్ట్‌ల తొలగింపు కోసం లాపరోటమీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే ఇటీవల కాలంలో ఆయనకు మళ్లీ తీవ్ర కడుపునొప్పి రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా, వ్యాధి కాలేయంతో పాటు పొత్తికడుపులోని పెరిటోనియం ప్రాంతానికి కూడా ప్రమాదకర రీతిలో విస్తరించినట్లు తేలింది. కేసు అత్యంత క్లిష్టంగా మారడంతో దాదాపు 8 ప్రముఖ ఆసుపత్రులు ఆపరేషన్ చేయడానికి చేతులెత్తేశాయి. దీంతో తీవ్ర నిరాశకు గురైన కుటుంబ సభ్యులు చివరకు జమ్మికుంటలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆశ్రయించారు. రోగి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన జనరల్ సర్జన్ డాక్టర్ మహిపాల్..



కాలేయం, పొత్తికడుపు భాగంలో సుమారు 12 పరాన్నజీవి తిత్తులు (హైడాటిడ్ సిస్ట్స్) ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి అత్యంత సున్నితంగా ఉన్నప్పటికీ, ధైర్యంతో 'ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ' ద్వారా శస్త్రచికిత్స నిర్వహించాలని నిర్ణయించారు. ఆపరేషన్ సమయంలో కాలేయం, పొత్తికడుపు గోడలకు అంటుకుని ఉన్న 12 తిత్తులను, వాటి గోడలను అత్యంత జాగ్రత్తగా తొలగించారు. తిత్తుల్లోని పరాన్నజీవులు శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేకమైన 'స్కోలిసైడల్ ఏజెంట్' సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సర్జరీని నూటికి నూరు శాతం విజయవంతం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ... హైడాటిడ్ సిస్ట్ వ్యాధి శరీరంలోని ఇతర అంతర్గత అవయవాలకు విస్తరించినప్పుడు ఆపరేషన్ చేయడం అత్యంత ప్రమాదకరమని, అయినప్పటికీ రోగి ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా రిస్క్ తీసుకుని శస్త్రచికిత్స పూర్తి చేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన, సంక్లిష్టమైన వైద్యాన్ని నైపుణ్యంతో స్థానికంగానే తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తీసుకురావడమే తమ ఆసుపత్రి ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.బడా నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్తే లక్షల రూపాయలు ఖర్చయ్యే ఇంతటి పెద్ద ఆపరేషన్‌ను స్థానిక జమ్మికుంటలోనే అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా పూర్తి చేసి తమ పెద్దాయనకు ప్రాణం పోసినందుకు బాధితుడి కుటుంబ సభ్యులు డాక్టర్ మహిపాల్‌కు, ఆదిత్య హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు మరమ్మత్తులను విస్మరించిన ఇసుక క్వారీ యాజమాన్యం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి నుండి రెడ్డిపల్లికి వెళ్ళే రోడ్డు ఇసుక లారీల రవాణాతో ధ్వంసం అయినందున మరమ్మత్తులకు గ్రామస్థులు ఆందోళన చేపట్టగా దిగివచ్చిన ఇసుక రీచ్ యాజమాన్యం హామీ ఇచ్చి విస్మరించిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోతిరెడ్డి పల్లి ఇసుక రీచ్ కు లారీల రవాణా ద్వారా సుమారు మూడు కిలో మీటర్ల వరకు రోడ్డు ధ్వంసమై భారీ గుంతలు ఏర్పడి గత సంవత్సరం నుండి వాహన దారులతో పాటు మా గ్రామవాసులము మండలానికి ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులేదురుకొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు ద్వారా భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, చిట్యాల నుండి కరీంనగర్, వీణవంక, మానకొండూర్ మండలాల నుండి జమ్మికుంటకు రాకపోకలు కొనసాగుతుంటాయి. వెంటనే అధికారులు సైతం రోడ్డు మరమ్మత్తులకు అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కాల్వర్టుపై పడ్డ గుంతను పూడ్చండి

- జిల్లా ట్రైనీ కలెక్టర్ ఆదేశించిన పట్టించుకుని కాంట్రాక్టర్

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి లింగాపూర్ గ్రామ సరిహద్దులో గల కాల్వర్టపై పెద్ద గుంత పడి ప్రయాణికులకు ప్రమాదకంగా మారింది. లింగాపూర్ గ్రామ సరిహద్దులో గల కాల్వర్ట పై



పడ్డ గుంత ను పూడ్చివేయాలంటూ ఆర్ అండ్ బి అధికారులకు వాహనదారులు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులను రూ. 15 లక్షల రూపాయలతో మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయగా , సంబంధిత కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేపట్టారాని విమర్శలు వినిపిస్తున్నాయి. మరమ్మత్తులు చేపట్టిన రహదారిని జిల్లా ట్రైని కలెక్టర్ హరి ప్రసాద్ సుమారుగా ఇటీవలే పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ పై అగ్రహం వ్యక్తం చేస్తూ మళ్లీ మరమ్మతులను నాణ్యతగా చేపట్టాలని సూచించినప్పటికీ జిల్లా అధికారుల ఆదేశాలను సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిరక్ష్యం వల్లే కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి లింగాపూర్ నుండి లక్ష్మీ మ్మపూర్ వరకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

25న విద్యార్థులకు మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు

-మండల విద్యాధికారి విజయ్ కుమార్

రామగిరి ప్రభాతవార్త:



కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) మండల స్థాయి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఎంపిక పోటీలు ఈనెల 25న నిర్వహి స్తున్నట్లు మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్. 14,17 సంవత్సరాల బాయ్స్,గర్ల్స్ కమాన్ పూర్ మండలంలోని ప్రభుత్వ ఆమోదిత , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు 202627 ఎస్‌జిఎఫ్‌ఐ ఫారంపై ప్రధానోపాధ్యాయుల సంతకం తప్పనిసరిగా తీసుకొని హాజరు కావాలన్నారు వివరాలకు 9177025 43976, 918919942159 సంప్రదించాలని కోరారు.